


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 53 | పేజీలు : 12 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | శనివారం 22 ఫిబ్రవరి 2025 | వెల : 2-00



## మిర్చి రైతుకు కేంద్రం అండ!

- క్వింటాలుకు రూ.11,600 కంటే ఎక్కువ ఇవ్వాలని అడిగాం
- మార్కెట్ రేటు, పెట్టుబడి వ్యయానికి మధ్య వ్యత్యాస భారం కేంద్రం పైనే
- ఎంఐఎసను 75శాతం పొడిగించేందుకు చర్యలు : కేంద్ర మంత్రి రామ్మోహన్
- కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో భేటీ

స్వర్ణసాగరం న్యూఢిల్లీ/అమరావతి/శ్రీకాకుళం

మిర్చి కొనుగోళ్లకు సంబంధించి మార్కెట్ రేటుకు, పెట్టుబడి వ్యయానికి మధ్య వ్యత్యాసాన్ని భరిస్తామని కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పష్టమైన హామీ ఇచ్చారని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీం(ఎంఐఎస్) కింద మిర్చి కొనుగోళ్లను 25 శాతం నుంచి 75శాతం వరకు పొడిగించేందుకు కమిటీ ఆఫ్ మినిస్టర్స్ ద్వారా అనుమతి తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలోని కృషిభవన్‌లో మిర్చి రైతుల సమస్యలపై చర్చించేందుకు శివరాజ్‌సింగ్ చౌహాన్, రామ్మోహన్‌నాయుడు, కేంద్ర వ్యవసాయ అధికారులతో పాటు గుంటూరుకు చెందిన మిర్చి రైతు బండారు శ్రీనివాసరావు భేటీ అయ్యారు. రాష్ట్ర వ్యవసాయ అచ్చెన్నాయుడు, రాష్ట్ర వ్యవసాయ అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. - మిగతా3లో

## ఇక ఫుల్ టైమ్ పాలిటిక్సేనా

- సినిమాలు చేయడానికి సిద్ధంగా లేరన్న వార్తలు ఆయన ఫ్యాన్స్‌ను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి
- ఇప్పటి వరకూ ఒప్పందం చేసుకున్న సినిమాలను ఎలాగోలా పూర్తి చేసి పూర్తి స్థాయి రాజకీయాలు చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది
- కసితో రాజకీయాలకు వచ్చిన పవన్ కల్యాణ్ దానినే ప్రధానంగా ఎంచుకోవవాలని నిర్ణయించుకున్నారు
- రెండు పడవల మీద కాలు మోపేకంటే ఒకదానిలో ఉండి లక్ష్యాన్ని చేరడం కోసం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సన్నిహితులు చెబుతున్నారు.



స్వర్ణసాగరం విజయవాడ

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి రాజకీయాలకే పరిమితమయ్యేటట్లే కనిపిస్తుంది. ఆయన ఇకపై సినిమాలు చేయడానికి సిద్ధంగా లేరన్న వార్తలు ఆయన ఫ్యాన్స్‌ను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటి వరకూ ఒప్పందం చేసుకున్న సినిమాలను ఎలాగోలా పూర్తి చేసి పూర్తి స్థాయి రాజకీయాలు చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఆరోగ్యం కూడా ఇబ్బంది పెడుతుంది. సరైన సమయంలో తిండి లేకపోవడం, నిద్రలేమి వంటి వాటితో తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. కానీ కసితో రాజకీయాలకు వచ్చిన పవన్ కల్యాణ్ దానినే ప్రధానంగా ఎంచుకోవవాలని నిర్ణయించుకున్నారు. రెండు పడవల మీద కాలు మోపేకంటే ఒకదానిలో ఉండి లక్ష్యాన్ని చేరడం కోసం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సన్నిహితులు చెబుతున్నారు. ఎందుకంటే ఇటీవల - మిగతా3లో



## జమ్మూకశ్మీర్‌పై ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం

- భారత్ తీవ్ర అభ్యంతరం
- ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం
- ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు
- ఎర్డోగాన్ వ్యాఖ్యలపై టర్కీ అంబాసిడర్‌కు భారత్ తీవ్ర నిరసన
- జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగం
- భారత్‌కు వ్యతిరేకంగా చొరబాట్లు, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ ప్రేరేపిస్తోంది




## భారత్‌కు అమెరికా సాయం.. బంగ్లాకు మళ్లిందా?

- అమెరికా 21 మిలియన్ డాలర్ల సాయం.. కొత్త మలుపు
- ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో బీజేపీ-కాంగ్రెస్‌లు పరస్పరం విమర్శలు గుప్పించుకుంటున్న సంగతి తెలిసిందే.
- ఆ సాయాన్ని బంగ్లాదేశ్‌కు మళ్లించారంటూ ఓ జాతీయ మీడియా సంస్థ నుంచి కథనం




## టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ

- టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారభించబోతోంది
- ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది
- 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది
- త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు.
- టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి
- ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది

## యూఎస్ఏఐడీ నిధుల వ్యవహారం కలవరపెడుతోంది

- "యూఎస్ఏ కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినేషన్ పేర్కొన్న విషయం మా దృష్టికి వచ్చింది
- ఇది తీవ్రంగా కలవరచే అంశం
- ఇది భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కిందకే వస్తుంది
- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్



## కో ఆప్టెక్స్‌తో ఆప్కో ఒప్పందం

- ఏపీ, తమిళనాడు మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఎంవోయూ
- పెరిగిన మార్కెట్ తో ఏపీ చేనేత కార్మికులకు ప్రయోజనం



స్వర్ణసాగరం విజయవాడ

రాష్ట్రంలోని చేనేత కార్మికులకు 365 రోజులు పని కల్పించే లక్ష్యంలో భాగంగా మరో కీలక ముందుడగు పడింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన ఆప్కో, కో ఆప్టెక్స్ ఏజెన్సీలు తమ షోరూమ్ ల్లో రెండు రాష్ట్రాల చేనేత వస్త్రాలు విక్రయించుకునేలా ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది రూ.9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని ఆప్కో, కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో శుక్రవారం జరిగిన బయ్యర్, సెల్లార్ మీట్ లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధితో పాటు చేనేత ఉత్పత్తులకు విస్తృతమైన మార్కెట్ సదుపాయం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ నగరాల్లో ఆప్కో ఆధ్వర్యంలో చేనేత ఎక్స్ పోలు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తూ వస్తోంది. చేనేత కార్మికులకు నేటి తరం అభిరుచులకు అనుగుణంగా డిజైన్లు, దుస్తుల తయారీపై శిక్షణ ఇస్తూ, తయారైన చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల చేనేత సంస్థలతో కూడా ఒప్పందాలు కుదుర్చుకోవాలని - మిగతా3లో

## నెట్‌వర్క్‌ను పెంచలేదు

- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో ఏపీ ఫైబర్ నెట్ అధికారుల భేటీ
- దినేష్ కుమార్ ఐఏఎస్ ఒక్క రోజు కూడా నెట్‌వర్క్‌ను పెంచే ప్రయత్నం చేయలేదు
- వ్యూహం సినిమా విషయంలో నోటీసు ఇస్తే నేటికీ సమాధానం లేదు
- రెండు రోజుల్లో తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలతో వివరణ ఇస్తామని జీవీ రెడ్డి స్పష్టం



స్వర్ణసాగరం అమరావతి

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో ఏపీ ఫైబర్ నెట్ అధికారులు శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ భేటీ కాసేపటి క్రితమే ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని మంత్రి కార్యాలయ అధికారులు లేఖ రాశారు. రెండు రోజుల్లో తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలతో వివరణ ఇస్తామని జీవీ రెడ్డి స్పష్టం చేశారు. ఎండీ దినేష్ కుమార్‌ను సైతం వివరణ ఇవ్వాలని మంత్రి జనార్దన్ రెడ్డి కోరారు. రేపు సాయంత్రానికి వివరణ ఇవ్వాలని దినేష్ కుమార్‌ను ఆదేశించారు. ఇరువైపులా వివరణలు వచ్చాక వాటి ఆధారంగా ఈ వ్యవహారంలో ముందుకు వెళ్లాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కాగా.. ఏపీ ఫైబర్ నెట్ ఎండీ దినేష్ కుమార్ - మిగతా3లో

# టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ

**ముంబై :** టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారభించబోతోంది. ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది. మెల్లగా ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఇంత కాలం అధిక దిగుమతి పన్నుల కారణంగా టెస్లా కంపెనీ భారత్ లో కార్ల అమ్మకాలు చేపట్టలేదు. ఇప్పుడు ఇప్పుడు 40,000 డాలర్ల కంటే ఎక్కువ ధర ఉన్న హై-ఎండ్ కార్లపై కస్టమ్స్ సుంకాన్ని 110 శాతం నుంచి 70 శాతానికి కేంద్రం తగ్గించింది. దీంతో ఇండియాలో కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. . టెస్లా కంపెనీ కార్ల అమ్మకాలు మన దేశంలో ముందుగా మొదలవుతాయి. దీని కోసం ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన ఆ కంపెనీ కార్లను దిగుమతి చేసుకుంటారు. జర్మనీ ప్లాంట్ నుంచి కార్లను ఇండియాకు దిగుమతి చేయనున్నారు. టెస్లా పవర్ ఇండియా పేరుతో పాత బ్యాటరీలను రీకండిషన్ చేయడానికి, విక్రయించడానికి తన బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను ఇటీవలే ప్రారంభించింది. 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు. మస్క్ మాత్రం వ్యాపార ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల టెస్లా కారు ధరలు తగ్గడంతో పాటు పెద్ద మార్కెట్‌ను ఆకర్షించగలుగుతుంది. భారత్ ప్రభుత్వం కూడా ఈవీ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు అందిస్తున్నందున అవకాశాలు అందిపుచ్చుకోవాలని అకుంటోంది. టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన .. ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు,




తెలంగాణ రాష్ట్రాలు టెస్లాను తమ రాష్ట్రానికి ఆహ్వానించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. భూమితో పాటు పారిశ్రామిక రాయితీలు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. మస్క్ పెట్టుబడి ప్రకటన చేశారు కానీ.. ప్లాంట్ పెడతారా.. ప్లాంట్ ఎప్పుడు పెడతారు అన్నది మాత్రం చెప్పలేదు. టెస్లా కోసం తెలుగు రాష్ట్రాలు కూడా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది. కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చినందున.. మరో సారి అలాంటి పెట్టుబడి తీసుకు వస్తే.. ఆటోమొబైల్ హబ్ గా మారే అవకాశం ఉంది. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకునే చాన్స్ ఉంది. అయితే గుజరాత్ కూడా రేసులో ఉంది. ఎలాన్ మస్క్ ఏ రాష్ట్రం వైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది. అన్ని రాష్ట్రాలు తమ రాష్ట్రంలోనే ప్లాంట్ పెట్టేలా ప్రయత్నించనున్నాయి. తెలంగణ కూడా గట్టిగా ప్రయత్నిస్తోంది.

# పార్టీ ఇమేజ్ కే కాషాయం ప్రాధాన్యం

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని న్యూఢిల్లీకి తదుపరి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేశారు. న్యూఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా పేరును బీజేపీ ప్రకటించింది. బుధవారం సాయంత్రం రాజధానిలో బీజేపీ లేజిస్లేటివ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పేరును బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించింది. రేఖ గుప్తాను ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే రేఖాగుప్తా తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ వెంటనే సీఎం సీటును జాక్ పాట్ గా కొట్టేశారు. ఆమె షాలిమార్ బాగ్ అసెంబ్లీ నియోజక వర్గ నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో బీజేపీ 27ఏళ్ల కలను సాకారం చేసుకుంది.వాస్తవానికి బీజేపీలో సీఎంల ఎంపిక సాఫీగా కొనసాగుతుంది. ఎంత మంది సీనియర్లు సీఎం సీటు కోసం పోటీ పడినప్పటికీ వారందరినీ కూల్ చేసి.. ఆ పార్టీ పెద్దలైన మోదీ, అమిత్ షా ఎవరికి సీఎం పదవి అప్పగించాలని అనుకుంటారో వారికే అప్పగిస్తారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో రేఖా గుప్తాకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న రాజధాని ఢిల్లీకి ఫస్ట్ టైం ఎమ్మెల్యేను సీఎంగా బీజేపీ ప్రకటించడంతో రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనించాయి. చాలా మంది సీనియర్ నేతలను కాదని ఈమెకు బీజేపీ అధిష్టానం ఇంత ప్రియారిటీ ఇచ్చిందో అని ఆలోచనలో పడ్డారు. ఎమ్మెల్యేగా కూడా రాజకీయ అనుభవం లేని మహిళను సీఎం స్థానంలో కూర్చోబెట్టడంలో బీజేపీ హైకమాండ్ ప్లాన్ ఏంటని అనుకుంటున్నారు. రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి రాజకీయ వర్గాల్లో ఈ ప్రశ్నలు చక్కర్లు కొడుతున్నాయి.ఢిల్లీలో 48 స్థానాల్లో బీజేపీ గెలిచినప్పటి నుంచి ఢిల్లీ సీఎం వీళ్లు అవుతారంటూ చాలా మంది పేర్లు వినిపించాయి. కానీ బీజేపీ మొదటి నుంచే మహిళను సీఎం చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో బన్సారీ స్వరాజ్, స్మృతీ ఇరానీ పేర్లు తెరమీదకు వచ్చాయి. కానీ అనూహ్యంగా రేఖా గుప్తా పేరును బీజేపీ హైకమాండ్ ప్రకటించింది. సీఎం పదవి కోసం చాలా మంది వారసులు పోటీ పడ్డారు. కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మతో పాటు



సుష్మస్వరాజ్ కూతురు కూడా లైన్లో ఉన్నారు. కానీ వారందరినీ కాదని రేఖా గుప్తాను అవకాశం ఇచ్చారు.అంతకు ముందు మహారాష్ట్ర, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో కూడా ఊహించని పేర్లను ప్రకటించారు మోదీ, షా. మధ్యప్రదేశ్ సీఎంగా శివరాజ్ సింగ్ చౌహాన్ ను కాదని మోహన్ యాదవ్ ను సెలక్ట్ చేశారు. చౌహాన్ కు మధ్యప్రదేశ్ లో భారీ క్రేజ్ ఉంది. అయినా సరే ఆయనను కేంద్రానికే పరిమితం చేశారు. కొత్త నాయకత్వానికి అవకాశం అందించారు. రాజస్థాన్ లో వసుంధర రాజే వంటి వారు గట్టిగా ఒత్తిడి తెచ్చినప్పటికీ భజన్ లాల్ శర్మకు ఛాన్స్ ఇచ్చారు. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవీస్ కు అవకాశం ఇవ్వడానికి ఆయన సీఎంగా చేసి.. డిప్యూటీ సీఎంగా ఉండటానికి ఏ మాత్రం సంకోచించకపోవడమే కారణం. హర్యానాలో కూడా నాయబ్ సింగ్ సైనీకి అవకాశం కల్పించారు.మోదీ, అమిత్ షాల వెనుక ఈ సెలక్షన్ పద్ధతి పార్టీ బలోపేతం కావాలి కానీ నాయకులకు వ్యక్తిగత ఇమేజ్ పెరగకూడదన్న కారణం ఉందని అనుకోవచ్చు. బీజేపీ ప్రస్తుత ముఖ్యమంత్రులంతా కూడా ఓ రకంగా పాపులారిటీ లేని వారే. ఒక్క ఆదిత్యనాథ్ మాత్రమే ప్రస్తుతం కాస్త ఇమేజ్ ఉన్న ముఖ్యమంత్రి. పార్టీ కన్నా ఎక్కువగా ఏ నేత బీజేపీలో పాపులర్ కాకూడదన్నది బీజేపీ అగ్రనేతల వ్యూహం అని అంటున్నారు.

# లక్ష కోట్లతో ఇండియా అప్పు తీరిపోతుందే

**న్యూఢిల్లీ :** చదువుతుంటే సినిమా గుర్తుకు వస్తోంది కదూ. కానీ పై ఉపోద్ఘాతం సినిమా గురించి కాదు. కాల్పానిక సాహిత్యం అంతకన్నా కాదు. మొత్తంగా బ్యాంకుల్లో ఉండిపోయిన డబ్బు.. ఎవరు తీసుకోవడానికి ముందుకు రాని డబ్బు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వేల కోట్లు ఉన్నాయి.. అవి సంవత్సరాలుగా అందులోనే మూలుగుతున్నాయి. ఓ నివేదిక ప్రకారం చాలామంది డబ్బులను పొదుపు చేసి మర్చిపోవడంతో అవన్నీ కూడా ఇన్ ఆక్టివ్ మోడ్ లోకి వెళ్లిపోతాయి. దీనినే బ్యాంకింగ్ పరిభాషలో నిర్వహణ లేని సొమ్ము అని పిలుస్తారు. అయితే క్లెయిమ్ చేయని డబ్బు కొన్ని వేల కోట్ల వరకు ఉంటుందట. ఆ డబ్బు సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, టర్మ్ డిపాజిట్లు, లైఫ్ ఇన్సూరెన్స్ వంటి పాలసీల్లో ఉందట. బ్యాంకు డిపాజిట్లలో 62,000 కోట్లు, స్టాక్స్ లో 25 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్స్ లో 35వేల కోట్లు, ఈపీఎఫ్ లో 48 వేల కోట్లు, ఇన్సూరెన్స్ లో 21,500 కోట్ల రూపాయల నగదు ఉందట. ఇదంతా కలిపి లక్ష కోట్లు పై మాటే ఉందట.. అయితే ఈ డబ్బును కేంద్రం తీసుకోవడానికి అవకాశం లేకపోవడంతో అలానే ఉంటున్నదట. నిబంధనలు అందుకు అంగీకరించకపోవడంతో ఆ డబ్బు చాలా సంవత్సరాలుగా ఇన్ యాక్టివ్ మోడ్ లో ఉంటున్నదట.యాక్టివ్ మోడ్ లో ఉన్న డబ్బును ప్రభుత్వం తీసుకోవడానికి ఉండదు. నిబంధనలు కూడా అందుకు అంగీకరించవు. ఆ డబ్బును ఇతర మార్గాలకు మళ్లించే అవకాశం కూడా లేదు. ఆ డబ్బును ఏం చేస్తారనేది ఇప్పటివరకు తెలియదు. అయితే ఈ డబ్బు కనుక ప్రభుత్వం చేతికి వస్తే చాలావరకు అప్పు తీరుతుంది.. ప్రస్తుతం మన దేశపు అప్పు లక్షల కోట్లను దాటింది. ప్రభుత్వాలు పంచుట పథకాలకు పన్నులను మళ్లిస్తున్న




నేపథ్యంలో కీలక రంగాలకు కేటాయింపులు లేకుండా పోయాయి. ఫలితంగా అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు తేవాల్సి వస్తోంది. ఆ అప్పులను దీర్ఘకాలిక వడ్డీ కింద చేర్చి.. ప్రతి ఏడాది కిస్తీల మాదిరిగా చెల్లించాల్సి వస్తోంది. అయితే ప్రభుత్వానికి గనక ఇలా మూలుగుతున్న డబ్బు చేరితే అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టవచ్చు. లేదా దేశం తెచ్చిన అప్పును కొంతలో కొంత తీర్చవచ్చు.. దానివల్ల ప్రభుత్వాలకు పన్నులు పెంచే అవకాశం ఉండదు. ధరలను పెంచే అవకాశం ఉండదు. పైగా పన్నులను తగ్గించవచ్చు. ధరల స్థిరీకరణ పై కూడా సమగ్రమైన నిర్ణయం తీసుకోవచ్చు. అయితే ఈ డబ్బు కొన్ని సంవత్సరాలుగా అలానే ఆయా విభాగాలలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ఈ డబ్బు గనుక ప్రభుత్వం తీసుకోవాలి అనుకుంటే నిబంధనలను సరళతరం చేయవచ్చు. అయితే ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఇంత డబ్బు మూలుగుతున్న విషయం బయటకి తెలియడంతో జనాల్లో విస్తృతమైన చర్చ మొదలైంది.. ఆ డబ్బును బయటికి తీసుకొచ్చి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తే దేశం బాగుపడుతుందని నెటిజన్లు పేర్కొంటున్నారు.

## జమ్మూకశ్మీర్‌పై ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం..




**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌కు సంబంధించి పాకిస్థాన్ పర్యటనలో తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితమని, ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌దీప్ జైశ్వాల్ అన్నారు. వారంవారం జరిపే మీడియా సమావేశంలో జైశ్వాల్ శుక్రవారంనాడు మాట్లాడుతూ, ఎర్డోగాన్ వ్యాఖ్యలపై టర్కీ అంబాసిడర్‌కు భారత్ తీవ్ర నిరసన తెలియజేసిందని చెప్పారు. భారతదేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారానికి సంబంధించి ఎర్డోగాన్ వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, భారత్‌కు వ్యతిరేకంగా చొరబాట్లు, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ ప్రేరేపిస్తోందని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాద విధానమే జమ్మూకశ్మీర్‌కు అసలైన ముప్పని అన్నారు.

**ఎర్డోగాన్ ఏమన్నారు?**


పాక్‌లో రెండ్రోజుల అధికార పర్యటనలో భాగంగా ఎర్డెగోన్ కశ్మీర్ అంశంపై మాట్లాడారు. కశ్మీర్ సమస్యను ఇండియా, పాకిస్థాన్ చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, కశ్మీర్ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానానికి అనుగుణంగా ఉభయదేశాలు చర్చించుకోవాలన్నారు. కశ్మీర్ సోదరులకు తాము సంఘీభావం తెలుపుతున్నట్టు ఆయన ప్రకటించారు.

**జమ్మూకశ్మీర్‌పై భారత్ వైఖరి ఏమిటి?**

కేంద్ర పాలత ప్రాంతాలైన జమ్ము, కశ్మీర్, లద్దాఖ్‌లు భారతదేశంలో అంతర్భాగమని భారత్ పదేపదే స్పష్టం చేస్తోది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను 2019 ఆగస్టు 5న రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. తిరిగి రాష్ట్ర హోదా కల్పించే దిశగా ఇటీవల జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు సైతం నిర్వహించింది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

## భారత్‌కు అమెరికా సాయం.. బంగ్లాకు మళ్లిందా?

**న్యూఢిల్లీ:** అమెరికా 21 మిలియన్ డాలర్ల సాయం వ్యవహారం.. కొత్త మలుపు తిరిగింది. ఆ సాయం భారత సార్వత్రిక ఎన్నికలను ప్రభావితం చేసేందుకేనన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో బీజేపీ-కాంగ్రెస్‌లు పరస్పరం విమర్శలు గుప్పించుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ లోపు ఆ సాయాన్ని బంగ్లాదేశ్‌కు మళ్లించారంటూ ఓ జాతీయ మీడియా సంస్థ నుంచి కథనం వెలువడంది.




దాని ఆధారంగా బీజేపీ-కాంగ్రెస్‌లు పరస్పర ఆరోపణలతో మండిపడుతున్నాయి. భారత్‌లో ఓటింగ్ శాతం పెంపు కోసం ఇచ్చిన ఆ నిధులను బంగ్లాదేశ్‌లో ఓ ప్రాజెక్టు వినియోగించారన్నది ఆ కథనం సారాంశం?. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ దీనిని ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసి.. బీజేపీ, ఆ పార్టీ అనుకూల మీడియాపై విరుచుకుపడ్డారు. దానిని షేర్ చేస్తూ ప్రతిపక్ష కాంగ్రెస్ బీజేపీపై నిప్పులు చెరుగుతోంది. అయితే.. ఆ కథనాన్ని ఫేక్ అంటూ బీజేపీ ఖండించింది. భారత్ లో ఎవరినో గెలిపించడానికి గత అధ్యక్షుడు జో బైడెన్ 21 మిలియన్ డాలర్ల(రూ.182 కోట్ల నిధులు) కేటాయించారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఓటింగ్‌ను పెంచడంద్వారా భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు బైడెన్ ప్రయత్నించారని ట్రంప్ విమర్శించారు. అందుకే డోజ్ దానిని రద్దు చేసిందని సమర్థించుకున్నారు. ఈ ట్రంప్ వ్యాఖ్యలపై భారత్‌లో దుమారం రేగింది. విదేశీ సంస్థల చేతుల్లో రాహుల్ గాంధీ కీలుబొమ్మలా మారారని బీజేపీ ధ్వజమెత్తగా.. ట్రంప్‌వి అర్థం లేని ఆరోపణలని కాంగ్రెస్ తిప్పికొట్టింది. ట్రంప్ వ్యాఖ్యలతో 2024 ఎన్నికల్లో విదేశీ శక్తులు పని చేస్తున్నాయని అప్పట్లో ప్రధాని మోదీ చేసిన ఆరోపణలు నిజమని తేలిందని బీజేపీ పేర్కొంది. విదేశీ శక్తులతో కలిసి రాహుల్ గాంధీ.. భారత్ వ్యూహాత్మక, భౌగోళిక ప్రయోజనాలను దెబ్బతీయాలని చూశారని బీజేపీ ఐటీ సెల్ హెడ్ అమిత్ మాలవీయ విమర్శించారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలు అర్థం లేని ఆరోపణలేనని కాంగ్రెస్ కొట్టిపారేసిం ది. యూఎస్ ఎయిడ్ ద్వారా దశాబ్దాలుగా భారత్‌లోని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు అందిన సాయంపై శ్వేత పత్రాన్ని కేంద్రం విడుదల చేయాలని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ డిమాండు చేశారు. ఇతర దేశాలకు ఇచ్చే నిధుల్లో కోత విధిస్తూ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఫిబ్రవరి 16న జాబితా ప్రకటించింది. అందులో భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు ఉద్దేశించిన నిధులను రద్దు చేసినట్లు ప్రకటించింది. డోజ్ నిర్ణయం.. భారత్‌లో రాజకీయ వివాదానికి దారి తీసింది.

## యూఎస్‌ఏఐడీ నిధుల వ్యవహారం కలవరపెడుతోంది

**న్యూఢిల్లీ:** భారతదేశంలోని ఎన్నికల ప్రక్రియలో జ్యోకం చేసుకునేందుకు గత బైడెన్ ప్రభుత్వం 21 మిలియన్ డాలర్లు కేటాయించడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుమానాలు వ్యక్తం చేయడం, అక్కడ ఎవరో ఎన్నిక కావాలని ప్రయత్నం చేసినట్టు ఉందని వ్యాఖ్యనించడంపై భారత విదేశాంగ శాఖ శుక్రవారంనాడు స్పందించింది. అమెరికా కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినేషన్ సమాచారం తీవ్రంగా కలవరపెడుతోందని ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ అన్నారు. "యూఎస్ఏ కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినేషన్ పేర్కొన్న విషయం మా దృష్టికి వచ్చింది. ఇది తీవ్రంగా కలవరచే అంశం. ఇది భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కిందకే వస్తుంది. దీనిపై సంబంధిత శాఖలు, ఏజెన్సీలు పరిశీలిస్తున్నాయి. ఇప్పటికిప్పుడు దీనిపై వ్యాఖ్యానించడం తొందరపాటే అవుతుంది. సంబంధిత అధికారులు పరిశీలించిన తర్వాత దీనిపై అప్డేడ్‌తో మీ ముందుకు వస్తాం" అని మీడియాతో మాట్లాడుతూ రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. డొనాల్డ్ ట్రంప్ గురువారంనాడు వాషింగ్టన్ డీసీలో జరిగిన రిపబ్లికన్ గవర్నర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతూ, భారత్‌లో ఎన్నికల కోసం మనం 21 మిలియన్ డాలర్లు ఎందుకు కేటాయించాలి? మనకే చాలా సమస్యలు ఉన్నాయి. మనం మన ఎన్నికల గురించి చూసుకోవాలి. భారత్‌లో ఎన్నికల కోసం 21 మిలియన్ డాలర్లు కేటాయించిన విషయం మీకు తెలుసా? అక్కడే ఎవరో ఎన్నిక కావాలని ప్రయత్నించినట్టు కనిపిస్తోంది. ఇది కిక్‌బ్యాక్ స్కీమ్‌లా కనిపిస్తోంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనికి ముందు ఫిబ్రవరి 16న అమెరికా డోజ్ శాఖ యూఎస్‌ఏఐడీ నిధుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. పొదుపు చర్యల్లో భాగంగా భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఉద్దేశించి 21 మిలియన్ డాలర్ల నిధులను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. కాగా, యూఎస్‌ఏఐడీ నిధులు భారత్‌లో ఎవరికి చేరాయో చెప్పాలనే డిమాండ్లు భారత్‌లో మొదలయ్యాయి. బీజేపీ, కాంగ్రెస్ మధ్య వివాదానికి కూడా దారితీసింది. కాంగ్రెస్ హయాంలో యూపీఏ ప్రభుత్వానికి, ఎన్జీఓలకు మిలియన్ డాలర్ల నిధులు అందాయని బీజేపీ విమర్శలు గుప్పించింది. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక నిధుల రాకడ తగ్గిందని ఆ పార్టీ నేతలు తెలిపారు. అయితే ఈ వాదనను కాంగ్రెస్ కొట్టివేసింది. ట్రంప్ చేసిన ఆరోపణల్లో అర్థం లేదని, యూఎస్‌ఏఐడీ నిధులు ఎవరెవరికి అందాయనే వివరాలతో ఆయన శ్వేతపత్రం విడుల చేయాలని డిమాండ్ చేసింది.

# కో ఆప్టెక్స్‌తో ఆప్కో ఒప్పందం

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించింది. రాష్ట్రంలోని చేనేత వస్త్రాలకు మార్కెట్ విస్తరణలో భాగంగా తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తో ఆప్కో ఒప్పందం చేసుకుంది. ఏపీ, తమిళనాడుకు చెందిన చేనేత,జౌళిశాఖ మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఆప్కో ఎండీ పావనమూర్తి, కో ఆప్టెక్స్ ఎండీ దీపక్ జాకబ్ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఇరు రాష్ట్రాలకు చేనేత సంస్థలు రూ.9.20 కోట్ల మేర ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ఒప్పందంతో తమిళనాడు కు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు. కో ఆప్టెక్స్, ఆప్కో మధ్య రూ.20 లక్షలు, ట్రిచీ, మదురై, తిరుచెన్ గోడ్ సర్కిల్, అరబిందో టైక్స్ టైల్స్ మధ్య రూ.1.25కోట్లు, సాలెమ్ సర్కిల్, శ్రీ సుదర్శన్ సిల్క్ మధ్య రూ.కోటి, ఈరోడ్ సర్కిల్, బళభద్ర నర్సింహా మూర్తి సంస్థ మధ్య రూ.50 లక్షల మేర ఒప్పందం కుదిరాయి. వాటితో మరిన్ని ఏపీ, తమిళనాడుకు చెందిన సంస్థల మధ్య ఒప్పందాలు కుదిరియి. త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆప్కో, కో ఆప్టెక్స్ ఒప్పందంతో ఏపీకి చెందిన చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి కలుగనుంది. నేతన్నల దగ్గర తయారవుతు న్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం లభిస్తోంది. కో ఆప్టెక్స్ కు చెందిన చేనేత వస్త్రాలు డబుల్ క్లాత్ బెడ్‌షీట్‌లు (కింగ్ సైజు), టర్కీ టవల్స్ (బ్లీచ్డ్, డైడ్), డోర్‌మ్యాట్‌లు, ఆరని సిల్క్ చీరలు, పళని టై, డై చీరలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన మంగళగిరి కాటన్, జరీ చీరలు, రాజమండ్రి కాటన్ చీరలు, బందర్ కాటన్ చీరలు, వెంకటగిరి కాటన్ చీరలు, మాధవరం కాటన్ చీరలు, సిల్క్ చీరతో పాటు ఇతర చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీతో పాటు తమిళనాడు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కో ఆప్టెక్స్ షో రూమ్ లో రాష్ట్రానికి చేనేత వస్త్రాలను విక్రయించుకునే సౌలభ్యం కలుగుతుంది. దీనివల్ల ఉత్పత్తవుతున్న సరకును ఎప్పటికప్పుడు అమ్మకం కావడం వల్ల నేతన్నలకు ఆర్థికంగా ఎంతో లబ్ధి కలుగుతుంది. చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంగా కూడా నెరవేరబోతోంది.



**తమిళనాడు బయ్యర్-సెల్లార్ మీట్ ను ప్రారంభించిన మంత్రి సవిత**

విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన బయ్యర్, సెల్లార్ మీట్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం కో ఆప్టెక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆ రాష్ట్ర మంత్రి ఆర్.గాంధీతో కలిసి పరిశీలించారు. చీరలు, ఇతర చేనేత వస్త్రాలను నాణ్యతను, ధరలను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన చేనేత, జౌళి శాఖ కార్యదర్శి వి.అమృతవల్లి, డైరెక్టర్ మేఘాశ్వీరి రవికుమార్, ఏపీ చేనేత, జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు, చేనేత సొసైటీలు, పలు వాణిజ్య సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# నెట్‌వర్క్‌ను పెంచలేదు..

-మొదటిపేజీ తరువాయి

ఐఏఎస్‌పై ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో అన్ని శాఖల్లో పురోగతి ఉందని.. ఫైబర్ నెట్‌లో ఎలాంటి పురోగతి లేదని మండిపడ్డారు. గతంతో పోలిస్తే ఈ సంస్థ ద్వారా ప్రభుత్వానికి ఒక్క రూపాయి ఆదాయం కూడా ఎందుకు రాలేదని నిలదీశారు. ఈ తొమ్మిది నెలల్లో ఒక్క కనెక్షన్ కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 78 వేల కిలోమీటర్ల ఆప్టిక్ ఫైబర్ ఉందని... ప్రతిరోజూ ఏదో ఒక సమస్య వస్తూనే ఉందని చెప్పారు. ఫైబర్ నెట్ విషయంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని జీవీరెడ్డి ధ్వజమెత్తారు.

**నెట్‌వర్క్‌ను పెంచలేదు..**

దినేష్ కుమార్ ఐఏఎస్ ఒక్క రోజు కూడా నెట్‌వర్క్‌ను పెంచే ప్రయత్నం చేయలేదని.. అలాంటప్పుడు కనెక్షన్‌లు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. గత మేనేజ్‌మెంట్‌తో కలిసి ఏమైనా కుట్ర ఉంది అని అనుకోవాలా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. సమస్యలు ఎక్కడైనా వస్తాయని.. అయితే ఒక్క రూపాయి కూడా రాలేదన్నారు. ఏంటిది ఐఏఎస్ దినేశ్ కుమార్ అంటూ మండిపడ్డారు. విధుల్లో అలసత్వం వహించవద్దని, ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే చెబుతున్నారని.. కానీ ఇక్కడ మాత్రం అసలు మొదలే పెట్టలేదని వ్యాఖ్యలు చేశారు.

**వారిని తొలగించాల్సిందే...**

ఎండీగా దినేష్ కుమార్ ఉన్నప్పటికీ ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ బిజినెస్‌ను ఒక్క అడుగుకూడా ముందుకు వెళ్లకుండా ముగ్గురు వ్యక్తులు చేస్తున్నారని ఆరోపించారు. చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ సత్యరామ్ భరద్వాజ్ , బిజినెస్ అడ్వైజర్ సురేష్ , ప్రాక్యూర్మెంట్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ మేనేజర్ శశాంక్ హైదర్ ఖాన్.. వీరి ముగ్గురిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ముగ్గురు ఏం చేసినా తదుపరి చర్యలు చాలా కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గతంలో డిసెంబర్ 24న ప్రెస్‌మీట్ పెట్టిన సమయంలో 410 మంది ఇర్రెగ్యులర్ ఉద్యోగులను తొలగించినట్లు ప్రకటించానని తెలిపారు. తాను ఇర్రెగ్యులర్ ఉద్యోగులను మాత్రమే తొలగించాలని చెప్పినట్లు తెలిపారు. అయితే నేటికీ కూడా ఒక్క ఉద్యోగిని కూడా తొలగిస్తున్నట్లు అధికారిక ఉత్తర్వులు ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు వాళ్లకు కోటిన్నర జీతం పని చేయకుండా ఇవ్వాలన్నారు. ఎండీకి వారిని తొలగించడానికి భయం ఏంటి అంటూ ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీరెడ్డి ప్రశ్నించారు.

**అకౌంట్స్ అడిగితే చూపించరా..**

వ్యూహం సినిమా విషయంలో నోటీసు ఇస్తే నేటికీ సమాధానం లేదన్నారు. చైర్మన్‌కు బుక్స్ ఆఫ్ అకౌంట్స్ అడిగితే చూపించరా అని ప్రశ్నించారు. ఏనుగులా ఉండే ఏపీ ఫైబర్ నెట్‌ను పీనుగులా చేశారని మండిపడ్డారు. చివరకు అధికారులు శవాలపై పేలాలు ఏరుకోవాలని చూస్తున్నారన్నారు. 2000 కోట్ల రూపాయల టర్నోవర్ చేయదగ్గ సంస్థ ఇది అని తెలిపారు. అవినీతి వేరు... ద్రోహం వేరన్నారు. పాకిస్థాన్ మాట విని మన అధికారులు ఆయుధాలు కొనకపోతే అది ద్రోహం కిందకు వస్తుందని.. ఏపీ ఫైబర్ నెట్‌లో జరిగేది ఇదే అని అన్నారు. ప్రజలు కట్టే పన్నులు అంటే లెక్కలేనితనం ఇది అని వ్యాఖ్యలు చేశారు.

**విజిలెన్స్ విచారణ**

"కేబుల్ ఆపరేటర్‌లు కొత్త కనెక్షన్‌లకు పర్మిషన్ ఇవ్వమని అడిగితే ఏం చేశారు. వారిని కనీసం లోపలికి కూడా పిలవడం లేదు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, సీఎం చంద్రబాబు పెట్టిన శ్రద్ధ కూడా మా అధికారులు ఈ సంస్థపై పెట్టడం లేదు. నేను వచ్చాక విజిలెన్స్ ఎంక్వయిరీకి సహకరించాలని సర్క్యూలర్ ఇచ్చాను. మా ఎండీ ఒక్కసారి అయినా విజిలెన్స్ వాళ్లకు కనిపించారా, వారితో మాట్లాడారా. జీవీ రెడ్డి చెప్పిన తరువాత కూడా జీతాలు ఇస్తున్నారు అని ఎవరైనా పత్రికల్లో రాస్తారు అనే నేను ఈ ప్రెస్‌మీట్ పెట్టాను. నేను చేయగలగడమా.. వెళ్ళిపోవడమా చూడాలి. ఈ సంస్థ దివాలా అంచున ఉంది. 600 కోట్లు ప్రజలు డబ్బులు ఈ సంస్థలో వున్నాయి. అధికారులు 10:45 గంటలకు వచ్చి 5 గంటలకు వెళ్ళిపోతే ఎలా... కనీసం ఓనర్ షిప్ తీసుకోరా" అంటూ ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి ప్రశ్నించారు.

# పవన్ పై ఉండవల్లి కొత్త ప్రేమ

**రాజమండ్రి :** మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయ సన్యాసం చేశారు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. అయితే ఆయన మాత్రం రాజకీయంగా దూరమయినా రాజకీయ సూచనలు చేయడం మాత్రం ఆపుకోలేకపోతున్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు కూడా తరచూ మీడియా సమావేశాల్లో పాల్గొనేవారు. ప్రధానంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు రాష్ట్ర విభజన హామీలు, మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థ ఇలా అనేక అంశాలపై మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడేవారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన పెద్దగా మాట్లాడటం లేదు. అధికారంలోకి వచ్చి తక్కువ రోజులే కావడంతో పెద్దగా స్పందించడం లేదన్నది ఆయన సన్నిహితుల వాదన,2004 నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్నంత వరకూ ఉండవల్లి అరుణ్ కుమార్ ఒకవెలుగు వెలిగారు. రెండుసార్లు రాజమండ్రి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. వైఎస్ ఆయన సలహాలు స్వీకరించేవారు. వైఎస్ ఆత్మ కేవీపీ రామచంద్రరావు కూడా ఉండవల్లితో చర్చించి ముఖ్యమైన నిర్ణయాలను వైఎస్ కు చేరవేసేవారు. ఉండవల్లి అరుణ్ కుమార్ సలహాలు తీసుకుంటున్నారంటే అందుకు కారణం ఆయన న్యాయవాది కూడా అవ్వడం కారణం. జక్కంపూడి రామ్మోహన్ రావు సాన్నిహిత్యంతో రాజకీయ రంగంలోకి కాలుమోపిన ఉండవల్లి అరుణ్ కుమార్ తర్వాత కాంగ్రెస్ లో కీలకంగా మారారు. అలాంటి ఉండవల్లి అరుణ్ కుమార్. వైఎస్ తనయుడు వైఎస్ జగన్ కూడా ఆయనను సంప్రదించలేదు. జగన్ మైండ్ సెట్ వేరు. ఇక చంద్రబాబుకు ఉండవల్లి అరుణ్ కుమార్ కు మధ్య వైరుధ్యాలున్నాయి. అందుకే ఆయన ఈ మధ్య కాలంలో పవన్ కల్యాణ్ ను ప్రశంసించడం మొదలు పెట్టారంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పవన్ కల్యాణ్ ఆశాజ్యోతి అంటూ కీర్తించారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నేతల్లో పవన్ కల్యాణ్ చాలా డిఫరెంట్ నాయకుడని ఉండవల్లి అన్నారంటే దువ్వుతున్నట్లే కనిపిస్తుంది. ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే రాజకీయాల్లో మనలేమన్న విషయం పవన్ కల్యాణ్ కు తెలుసునని, కానీ, పవన్ కల్యాణ్ ఉన్నది ఉన్నట్టు మాట్లాడి అందరినీ మెప్పిస్తున్నారని ఉండవల్లి అన్నారంటే అందులో లోతైన అర్థముందని చెబుతున్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్ కు బీజేపీ అంటే పడదు. బీజేపీ పొత్తుతో పవన్ ఉన్నారు. అయినా సనాతన ధర్మం అంటూ కాషాయవస్త్రాలు నిరంతరం ధరించే పవన్ కల్యాణ్ ను ప్రశంసిస్తున్నారంటే ఏదో పరమార్థం ఉండి ఉంటుందన్నది అనుకోక తప్పదు. అయితే ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయాల్లోకి తాను రానని చెబుతున్నారు. అంత అవసరం కూడా తనకు లేదంటున్నారు. అంతవరకూ బాగానే ఉంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రమే ఉండవల్లి మాట్లాడుతుంటారని చెబుతున్నారు. వినే నేత పవన్ కల్యాణ్ ఒక్కడే కావడంతో ఆయనతో తన మనసులో మాట చెప్పుకోవడానికే ఉండవల్లి ఈ రకమైన కామెంట్స్ చేసినట్లు అర్థమవుతుందన్నారు. మొత్తం మీద పవన్ అయినా తన హితోక్తులు వినకబోతారా? అన్న ఆశతోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనపడుతుంది.



# మిర్చి రైతుకు కేంద్రం అండ!

-మొదటిపేజీ తరువాయి

ఈ భేటీ అనంతరం రామ్మోహన్‌నాయుడు మీడియాతో మాట్లాడారు. మిర్చి రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని శివరాజ్‌సింగ్‌ను కోరినట్లు తెలిపారు. మిర్చి ఉత్పత్తి వ్యయాన్ని లెక్కిస్తే క్వింటాలుకు రూ.11,600 వచ్చిందని, అయితే అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. మిర్చి ఉత్పత్తి వ్యయ ధరను పెంచాలని ఐసీఏఆర్ అధికారులను కేంద్ర మంత్రి ఆదేశించారని చెప్పారు.

మిర్చి ఎగుమతులను ప్రోత్సాహించేందుకు తీసుకోవాల్సిన నిర్ణయాలు, వాటి అమలుపైనా చర్చించామని తెలిపారు. త్వరలో రాష్ట్రంలో మిర్చి రైతులు, ఎగుమతిదారులతో ఒక సదస్సు ఏర్పాటుచేసి, వారి సమస్యలు తెలుసుకుని, సహాయం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. తక్షణమే మిర్చి ఎగుమతులను పెంచడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌కు అనుసంధానించడంపై వచ్చే సలహాలు, సూచనలు అమలు చేస్తామని శివరాజ్‌సింగ్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాగా, మిర్చికి మద్దతు ధర ప్రకటించాలని రైతు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మిర్చికి నల్ల తామర సోకడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కేంద్రం తక్షణమే దీని నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, మిర్చి ఉత్పత్తి వ్యయం క్వింటాలుకు రూ.11,600గా లెక్కించగా, దీనికి అదనంగా కూలీ రేట్లు, రవాణా ఖర్చులు పెరిగిన విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. పూర్తి వివరాలు పంపితే, ఐసీఏఆర్‌తో సమీక్షించి, ఉత్పత్తి వ్యయాన్ని నిర్ధారించి, ధరలో వ్యత్యాసానికి సాయం చేయడం ద్వారా రైతులను ఆదుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. అలాగే మిర్చి ఎగుమతులకు చర్యలు తీసుకుంటామని చెప్పారని వివరించారు..

## ఇక ఫుల్ టైమ్ పాలిటిక్సేనా

-మొదటిపేజీ తరువాయి

ఒక దర్శకుడు పవన్ కల్యాణ్ తో సమావేశమై కథ వినిపించడానికి సిద్ధమవ్వగా అందుకు పవన్ సున్నితంగా తిరస్కరించినట్లు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. తాను ఇకపై సినిమాలు చేయదలచుకోలేదని, ప్రస్తుతం తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్నానని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ఎక్కువ సమయం వెచ్చించాల్సి ఉన్నందున సినిమాలకు ఇకపై సంతకం చేయనని చెప్పినట్లు తెలిసింది. పవన్ సన్నిహితుడు త్రివిక్రమ్ కూడా ఈ విషయాన్ని తన సన్నిహితుల వద్ద చెప్పడంతో ఇందులో నిజముందని అనుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఏపీ ప్రజలు తనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, తాను రాజకీయాల్లో ఎదిగి తిరిగి ఓడి వెనుదిరగడానికి పవన్ ఇష్టపడటం లేదు. జనసేన పార్టీ పెట్టినప్పుడే తాను ఇరవై ఐదేళ్లు రాజకీయాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు పవన్ కల్యాణ్. అనుకున్నట్లుగానే పదో ఏడాది ఆయన ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. అయితే తాను అనుకున్న పనులన్నీ పూర్తి చేయలేకపోతున్నారు. ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన హామీలతో పాటు కొన్ని కీలక, సున్నిత అంశాలను కూడా పరిష్కరించడానికి ఆయన సతమతమవుతున్నారు. రాష్ట్ర ఖజానాలో నిధులు లేకపోవడంతో ప్రభుత్వంపై కూడా ఆయన వత్తిడి తేలేకపోతున్నారు.. ప్రధానంగా యువతకు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నాననే బాధ అయనలో కనపడుతుందంటున్నారు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారికి పది లక్షల రూపాయల వరకూ రుణం మంజూరు చేసేదానిపైనా కూడా ఎలాంటి చర్యలు చేపట్టలేకపోతున్నారు. దీంతో అధికారులతో నిరంతరం చర్చలు జరుపుతుండటం, భోజనం చేసే సమయం కూడా లేకపోవడంతో ఆయన అనారోగ్యం పాలవుతున్నారు. జ్వరం, స్పాండిలైటిస్ తో బాధపడుతూ ఆయన ఇటీవల పుష్కర స్నానానికి వెళ్లిన ఫొటోలతో పవన్ బాడీ షేమింగ్ కూడా సోషల్ మీడియాలో గురయ్యారు. దీంతో? ఆయన పూర్తిగా సినిమాలకు స్వస్తి చెప్పాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. నిజంగా ఇది పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ కు బ్యాడ్ న్యూస్.

## ఈ చెట్టు 33 లక్షలట...

**రాజమండ్రి :** దేశ విదేశాలకు చెందిన విభిన్న మొక్కలతో కనువిందు చేసే కడియం నర్సరీలో ఏదో ఓ ప్రత్యేకత కనిపిస్తూనే ఉంటుంది.. అందుకే భారత కుబేరుడు ముఖేష్ అంబానీ అంతటి వాడే నేరుగా తన వారిని కడియం పంపించి తాను గుజరాత్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పార్కులో ఇక్కడి నుంచే లక్షల రూపాయలు వెచ్చించి మొక్కలను తీసుకెళ్లారు... ఒకప్పుడు దేశీయ జాతులకు చెందిన మొక్కలను అభివృద్ధి చేసే పద్ధతి నుంచి మరికొన్నాళ్లకు విదేశీజాతుల మొక్కలను కడయం నర్సరీల్లోనే అభివృద్ధి చేసే స్థాయికి చేరుకున్నారు ఇక్కడి రైతులు. విభిన్నంగా ఆలోచించి ఏకంగా విదేశాల్లో వందేళ్ల వయసున్న మొక్కలను ప్రత్యేక కంటైనర్ల ద్వారా ఇక్కడికి రప్పించి అంతర్జాతీయ స్థాయి నర్సరీ మార్కెట్‌తో పోటీపడుతున్నారు.. ఇదిలా ఉంటే కడియం నర్సరీలో ఇప్పుడు ఓ అరుదైన ఏళ్లనాటి చెట్టు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. ఎన్నో వెరైటీ బోన్సాయ్ మొక్కలను అభివృద్ధి చేసి నర్సరీల నిండానింపిన అనుభవం ఉన్న కడియం నర్సరీ రైతులు తాజాగా తీసుకువచ్చిన భారీ ఆకారంగల బోన్సాయ్ చెట్లతో వృక్ష ప్రేమికులను అమితంగా ఆకర్షిస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లాలోని కడియంలో శ్రీ శివాంజనేయ నర్సరీ రైతు మల్లు పోలరాజు మూడు రోజుల క్రితం విదేశాల నుంచి వీటిని తీసుకొచ్చిన చెట్లు ఇప్పుడు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. భారీ ఆకారంలో కలసాన్ని పోలి ఉన్న ఈ భారీ వృక్షాలు అందర్నీ అబ్బుర పరుస్తున్నాయి. ఈ చెట్టును "సిల్క్ ఫ్లోస్ ట్రీ అని పిలిచే దీని శాస్త్రీయ నామం. వీటిని ప్రత్యేక కంటైనర్ ఉంచి 75 రోజుల క్రితం షిప్ లో వేస్తే చెన్నై నుంచి ఇక్కడికి తీసుకువచ్చారు. దక్షిణ అమెరికా దేశంలో విరివిగా ఉండే ఈ మొక్కలను స్పెయిన్, థాయిలాండ్ వంటి దేశాల్లో విక్రయాలు చేపడుతున్నారు. పెద్దపెద్ద పార్కులు, హోటల్స్, ధనవంతుల గార్డెన్స్ లోనూ వీటిని ప్రత్యేక ఆకర్షణ కోసం పెంచుకుంటుంటారని నర్సరీ యజమాని తెలిపారు. ఈ చెట్టు వయసు వంద నుంచి నూట ఇరవై ఏళ్లు ఉంటుందని చెప్పారు.. కడియం నర్సరీలో ఉన్న ఈ చెట్లు ఇటీవలే హైదరాబాద్‌లోని చిలుకూరు సమీపంలో నిర్మించిన ఎక్స్‌పీరియం లో ఉన్నాయట.. సాధారణంగా బోన్సాయ్ మొక్కలు అంటేనే చాలా ఖరీదైనవిగా చెబుతుంటారు. ఇంత ఖరీదు ఎందుకు అంటే ఏళ్ల తరబడి వీటిని ఓ ప్రత్యేక రూపంలోకి మల్లించేందుకు చాలా ప్రయాస పడుతుంటారు. అంతేకాకుండా కొన్ని ప్రత్యేక వాతావరణంలో కూడా వీటిని కాపాడుకోవాల్సి ఉంటుంది.. కావాల్సిన ఆకృతిలోకి మళిచేందుకు చాలా కష్టపడాల్సి వస్తుంది.. అయితే ఇప్పుడు కడియం నర్సరీలో దర్శనమిస్తున్న ఈ అరుదైన వృక్షం సొంతం చేసుకోవాలంటే మాత్రం కళ్లు బైర్లు కమ్మాల్సిందే.. ఈ అరుదైన చెట్లు విషయానికి వస్తే ఒక్కొక్కటి రూ.35 నుంచి 40 లక్షలు ఉంటాయి.కాగా, నర్సరీలో ఉన్న ఈ చెట్టు ధర రూ.33 లక్షలు అని నర్సరీ యజమాని తెలిపారు. ప్రస్తుతం మోడులుగా కనిపిస్తున్న వీటికి చిన్నచిన్న కొమ్మలు వచ్చి రంగురంగుల పువ్వులు పూస్తాయి. అప్పుడు మరింత శోభాయమానంగా నీ మొక్కలు సందర్శకులను అలరిస్తాయి. ప్రపంచ నర్సరీ రంగంలో ఏమాత్రం తీసి పోమని చాటి చెప్పడానికే వీటిని ఇక్కడకు తీసుకొచ్చినట్లు నర్సరీ రైతు మల్లు పోలరాజు తెలిపారు.

## వైసీపీకి సేనాని సెగ...
## పవన్ పై కామెంట్స్ కు దూరం

**విజయవాడ :** ఎన్నికల్లో అంత ఘోరంగా ఓడడానికి కారణాలేంటని విశ్లేషించుకుంటున్న టైమ్‌లో ఆ ఒక్కడి జోలికి వెళ్లకుంటే బాగుండేదని..నేతల తమ మనోగతం బయటపెట్టారట. పవన్‌ను పర్సనల్‌గా అటాక్ చేయడం వల్లే కాపులు తమకు దూరమయ్యారని భావిస్తున్నారట వైసీపీ నేతలు. సేనానిని విమర్శించడం వల్ల యూత్ ఓట్లు కూడా తమకు పోలరైజ్ కాలేదని అనుకుంటున్నారట. పలువురు నేతల సూచనల ప్రభావమో..లేక వైసీపీ అధినేతే వాస్తవాలను గమనించారో తెలియదు కానీ..సేనాని జోలికి మాత్రం వెళ్లడం లేదంటున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు పవన్ లక్ష్యంగా మాటల తూటాలు పేల్చేవారు వైసీపీ నేతలు.

# 41 రకాల స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు అవకాశం

## ఐదేళ్ల తర్వాత మంజూరు కానున్న బీసీ కార్పొరేషన్ రుణాలు

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 21

బీసీ కార్పొరేషన్ మళ్లీ కళకళలాడుతోంది.ఐదేళ్ల తర్వాత లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసేందుకు ఎన్డిఏ కూటమి టీడీపీ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది.తొలుత బ్యాంకు లింకేజితో సబ్సిడీ రుణాలను వివిధ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టారు.సబ్సిడీ రుణాల కోసం బీసీలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.మొత్తం 41రకాల స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించుకునేందుకు దరఖాస్తులు స్వీకరించారు.వీటిలో పాటు రూ.8 లక్షల యూనిట్ విలువతో జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు కూడా అవకాశం కల్పించారు.ఆన్లైన్ ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు దరఖాస్తులను స్వీకరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి కార్పొరేషన్లకు పూర్వవైభవం వచ్చిందని కొందరు అభిప్రాయపడ్డారు.వివిధ రకాలైన స్వయం ఉపాధి యూనిట్లు,బీ ఫార్మసీ చేసిన నిరుద్యోగులకు జనరిక్ మందులు దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు అందజేయనున్నారు.గొర్రెల పెంపకం,మినీ డెయిరీ,మోడ్రన్ పవర్ లాండ్రీ, ఆటో,టాటా ఏస్,వెదురు బుట్టల తయారీ,సెల్ ఫోన్ రిపేర్ వంటి 41రకాల స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు రుణాలను మంజూరు చేయను న్నారు.ఇందులో వరదయ్య పాలెం మండలం నుండి 196 దరఖాస్తులు నమోదు చేసుకున్నారు.164 మంది దరఖాస్తు దారులు హాజరు కాగా,32 మంది గైర్హాజరయ్యారని ఎంపీడీఓ ప్రసాద్ తెలిపారు.ఎంపిక ప్రక్రియలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, వరదయ్యపాలెం రెండు శాఖలు,సప్తగిరి గ్రామీణ బ్యాంకు మూడు(చిన్నపాండూరు,సంతవేలూరు,వరదయ్యపాలెం)శాఖల మేనేజర్లు,అసిస్టెంట్ మేనేజర్లు పాల్గొన్నారు.







# క్యాట్ ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన కోట శ్రీచైతన్య విద్యార్థులు

కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 21

దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించేటటువంటి క్యాట్ లెవెల్ – 2 ఒలంపియాడ్ పరీక్షల్లో కోట పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ పరీక్షల్లో 80 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆపాఠశాల ప్రిన్సిపల్ చిరంజీవి వెల్లడించారు. ఇందులో 09 మంది విద్యార్థులు క్యాష్ ప్రైజ్,మెడల్,మెరిట్ సర్టిఫికేట్స్ సాధించగా 34మంది విద్యార్థులు మెడల్స్,మెరిట్ సర్టిఫికెట్స్ పొందరు.మిగిలిన 37 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు.క్యాష్ అవార్డ్స్ సాధించిన విద్యార్థులు కావాలి సాత్విక్ ప్రిన్స్,చాతుర్య,సాయి జాహ్నవి,స్ఫూర్తిక రెడ్డి,మౌనిక,గౌరీ శంకర్,మనస్వి,సిరి చందన,బొజ్జ హన్షితా అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలప్రాంగణంలో అభినందన సభను ఏర్పాటు చేసి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించడం జరిగినది. ముందుగా కోట ఎంఈఓ శైలజ గారు మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరంలాగే ఈ విద్యాసంవత్సరం కూడా కోట బ్రాంచ్ శ్రీ చైతన్య విద్యార్థులు క్యాట్ ఒలంపియాడ్ లెవెల్ 2 పరీక్షలో ఎక్కువమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం హర్షనీయమని తెలియజేశారు.అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి శ్రీ చైతన్య పాఠశాలల ఏ.జీ.ఎం. ఎన్ శ్రీకాంత్,ఆర్.ఐ.శ్రీనివాసులు ఇరువురు మాట్లాడుతూ మిగిలిన విద్యార్థులకు కూడా వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒలంపియాడ్ ఎగ్జామ్స్ లో పాల్గొనడానికి ఆసక్తి కనబరచాలని అందరినీ ఉత్సాహపరిచారు.జోనల్ డీన్ శివయ్య మాట్లాడుతూ చదువుతో పాటు ప్రతిభ నైపుణ్యాలను కనబరిచారు అని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ వేణుగోపాలరావు,ప్రైమరీ ఇంచార్జ్ హరిత,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ వినీల, జోనల్ పి ఈ టి ఠాగూర్ బాబు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# "వెలుగు కార్యాలయంలో 'సీ సి ల వీరంగం'


## విస్తుపోయిన ఉద్యోగులు

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 21



పొదుపు గ్రూపులను సమన్వయం చేస్తూ వారికి చేదోడు వాదోడుగా విధులు నిర్వహించాల్సినమహిళా వెలుగు సీసీలు తమ తమ వ్యక్తిగత వివాదాలు కారణంగా కార్యాలయంలో ఒకరిపై ఒకరుబూతు పదజాలంతో ఘర్షణకు దిగిన సంఘటన తోటపల్లి గూడూరు వెలుగు కార్యాలయంలో చోటు చేసుకుందితోటపల్లి గూడూరు సిసి ఆమెతోపాటు సౌత్ఆములూరుకు చెందిన సీసీలుఒకరిపై ఒకరు ఆగ్రహంతో ఊగిపోతూ బూతు పదజాలంతో టేబుల్ పై ఉన్న సామాగ్రితోదాడి చేసుకున్నారు .పొదుపు గ్రూప్ సభ్యులు ఇద్దరిని వారించేందుకు ఎంతోసర్దుబాటుకు ప్రయత్నించినాసాధ్యం కాలేదు.ఇరువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నారుఈ మహిళా సీసీలదాడులపై తోటి ఉద్యోగులు విస్తుపోయి చూడడం కొసమెరుపు.ఈ సీసీల వ్యవహారం మండలంలోచెట్ల కింద పలువురు చర్చించుకుంటున్నారు

# శివనాథపురం వద్ద వ్యక్తి హత్య



## ఆలస్యంగా వెలుగులోకి

స్వర్ణసాగరం, తొట్టంబేడు

తొట్టంబేడు మండలం శివనాథపురం సమీపంలో హత్య చేసి... ఇసుకలో పాతి పెట్టిన ఘటన ఆలస్యంగా శుక్రవారం వెలుగు చూసింది. తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్య కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రాజీవ్ నగర్ నుండి నెల్లిమానుకండ్రిగకు వెళ్ళే దారిలో నిర్మాణంలో ఉన్న ఓ ఇంటి వద్ద నుంచి ఇసుక తీసుకను తీసుకెళ్లేందుకు ఇద్దరు మహిళలు వెళ్లారు. ఇసుకను తవ్వుతుండగా మనిషి కాళ్లు బయటపడడంతో భయంతో పరుగులు తీశారు. సమాచారాన్ని తొట్టంబేడు పోలీసులకు తెలియజేయడంతో ఎస్ఐ ఈశ్వరయ్య తన బృందంతో ఘటనా స్థలికి చేరుకున్నారు. ఇసుకలో పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి వయసు సుమారు 40 నుంచి 45 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహం బాగా కుళ్ళిపోయి గుర్తు పట్టలేని స్థితిలో ఉండడంతో నెల రోజుల కిందట ఈ సంఘటన జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. ఘటనా స్థలానికి సమీపంలోనే పాదరక్షలు, లగేజీ కవర్లు కనపడటంతో డీఎస్పీ నరసింహమూర్తి, సీఐ తిమ్మయ్య సమక్షంలో క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించారు. తొట్టంబేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్నం వాసుదేవనాయుడు



తొట్టంబేడు, స్వర్ణసాగరం :

ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శిగా తొట్టంబేడు మండలానికి చెందిన ఉన్నం వాసుదేవనాయుడును నియమించింది. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం శుక్రవారం నియామక ఉత్తర్వులు పంపింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన ఉన్నం వాసుదేవ నాయుడును పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఉన్నం వాసుదేవనాయుడు ఈ సందర్భంగా తెలిపారు.

# జి.వి.ఆర్.ఆర్. జూనియర్ కళాశాల మరియు జనహిత వాత్సల్య వార్షికోత్సవ వేడుకలు





నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 21

నెల్లూరు జివి ఆ ర్ ఆర్ జూనియర్ కళాశాల వాత్సల్య సంయుక్త వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మొదట సరస్వతి దేవి చిత్రపటానికి నెల్లూరు విభాగ్ ప్రచారక్ నవీన్ మాలాలంకరణ చేశారు. తదుపరి పెద్దలు వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవీ సాంబశివరావు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . కార్యక్రమంలో సభా అధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏబి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జీవి సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో స్నేహం గురించి ఎలా ఉండాలో తెలియజేస్తూ రామాయణం, మహాభారతం సారాంశాలను, విశేషాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు . విద్యార్థులందరూ కూడా అదే విధంగా ఆచరించి సమాజంలో ఆదర్శంగా మెలగాలని సూచించారు . కార్యక్రమానికి ముఖ్యవక్తగా విచ్చేసిన నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు దేశ సేవా కార్యక్రమాలలో విరివిగా పాల్గొనాలని, సోదర భావంతో మెలగాలని, చిన్నతనం నుండే కష్టపడే తత్వం అలవర్చుకోవాలని, చదువుకి పేదరికం అడ్డుకాకూడదని, బాగా చదివి సమాజానికి, తల్లిదండ్రులకి దేశానికి, మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. సభా కార్యక్రమం అనంతరం విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. చివరలో అందరికీ స్వల్పాహారం .అందజేశారు

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# పల్లె పండుగ పనులతో అభివృద్ధి చెందుతున్న గోపాలరావు కాలనీ



వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 21

వరదయ్యపాలెం మేజర్ పంచాయతీలో గోపాలరావు కాలనీ లో పల్లె పండుగ పనులు శరవేగంగా జరిగింది. జాతీయ ఉపాధిహామీ నిధులు 20 లక్షలతో సిమెంట్ రోడ్ పనులు జరుగుతుంది.ఈ పనులను పన్నెం నిర్మల్ మరియు గ్యాస్ వెంకటేష్ ఆధ్వర్యంలో చేయించారు. దీనితో ఆ ప్రాంత ప్రజలు హర్షం తెలిపారు.జాతీయ ఉపాధి హామీ నిధులు కేటాయించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, సర్పంచ్ జ్యోతి, ఉప సర్పంచ్ బొప్పన చంద్రబాబు,వార్డు మెంబెర్ లకు కూటమి నాయకులకు, అధికారులకు గోపాలరావు కాలనీ లోని పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# గుండ్లకట్టమించి పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 21

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని గుండ్లకట్టమించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అంతర్జాతీయ మాతృబాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బేన్రాథ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని 1999 నవంబరు 17న యునెస్కో ప్రకటించిందని 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అని అన్నారు మండల విద్యాశాఖ అధికారి పి నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రపంచంలో చిన్న,పెద్ద భాషలన్నిటినీ రక్షించుకోవాలని,భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని తెలియజేసినారు.ఈ కార్యక్రమం లో రఘు పాఠశాల ఉపాధ్యాయులు

# వినియోగదారుల క్యాలెండరు కరపత్రాలు ప్రారంభించిన జాయింట్ కలెక్టర్

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 21



చిత్తూరు జిల్లా వినియోగదారుల తయారు చేసిన క్యాలెండర్ పట్టిక మరియు కరపత్రాలను శుక్రవారం చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాదరి చిత్తూరు జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షులు శేషాద్రి, తిరుపతి జిల్లా వినియోగదారుల అధ్యక్షులు రాజారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రేడ్స్ సంస్థ అధ్యక్షులు శేషాద్రి తిరుపతి జిల్లా అధ్యక్షులు శ్రీ రాజారెడ్డి లు మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయు బాయ్స్ సప్లై ఛార్జ్ 50 నుండి 100/– వరకు వసూలు చేస్తున్నారని ఈవిషయం మై స్పందించి గ్యాస్ సిలిండర్ డీలర్స్ సమావేసం ఏర్పాటు చేయలని, తరచు తూనికలు కొలతలు, పెట్రోల్ బంక్స్ తనిఖీ చేయాలనీ,హోటల్స్ లో ఆహార పదార్థాలు తనిఖీ చేయించాలని తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ను దుస్సాలువతో సత్కరించి మెమెంటో వినియోగదారుల ఫో రం ద్వారా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామారావు, సభ్యులు రమాదేవి, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# మైపాడు రోడ్డు విస్తరణ పనులపై నర్సాపురం మహిళల ఆగ్రహం

## కాంట్రాక్టర్ పనితీరుపై విమర్శలు

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 21



నెల్లూరు మైపాడు రోడ్డు విస్తరణ పనులుతీరుపై కాంట్రాక్టర్ వ్యవహార శైలినినిరసిస్తూ నర్సాపురం మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు విస్తరణ పనుల సందర్భంగా కాలనీలలో అడ్డంగా వేసినరహదారి వంతెనలుతొలగించడంతో మహిళలు వృద్ధులు చిన్నారులు పలు అవస్థలు ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు.ఈ విషయమై కాంట్రాక్టర్ ను ప్రశ్నించగానాపరాళ్ళు వేసుకోవాలని చెప్పినట్లు స్థానికులు తెలిపారు.పలుకుబడి ఉన్న వారికి మాత్రం కాంట్రాక్టర్ అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని వారు పేర్కొన్నారుకాంట్రాక్టర్ తన పద్ధతి మార్చుకొని ఆయా కాలనీల రహదారి వంతెనలు ఏర్పాటుచేసివీలుగా నడిచేటట్టు చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు

# ప్రశాంతంగా ముగిసిన బీసీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు



## 307 మంది దరఖాస్తుదారులు హాజరు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 21

మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాల బ్యాంకు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం రుణాల కొరకు 328 మంది దరఖాస్తు చేసుకోగా 307 మంది హాజరైనారు 21 మంది హాజరు కాలేదు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఏవో సిహెచ్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 4 కౌంటర్ల ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించామని తెలిపారు. వచ్చిన దరఖాస్తులు గ్రామాల వారిగా సిద్ధం చేసి సంబంధిత బ్యాంకులకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ ఇంటర్వ్యూల ప్రక్రియలో తోటపల్లి గూడూరు నరుకూరు పేడూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోడూరు కెనరా బ్యాంక్ ఈ దూరుపినాకిని గ్రామీణ బ్యాంక్ మేనేజర్లు మండల పరిషత్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ సహాయకులు దరఖాస్తుదారులు ఉన్నారు

# ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులుగా పూసల కుమార్ నాయుడు

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 21:



పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి, పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేస్తున్న వారికి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సముచిత స్థానం కల్పిస్తున్నాడు. ఈ క్రమంలో భాగంగా ఓజిలి మండలంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ఇనుగుంట గ్రామానికి చెందిన యువనా యకుడు పూసల కుమార్ నాయుడు ను ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా నియమించినందుకు జాతీయ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఓజిలి మండల పార్టీ కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో ట్రేడ్ యూనియన్ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఓజిలి మండలంలో వైఎస్ఆర్సిపి బలోపేతానికి మరింతగా శక్తివంచన లేకుండా పనిచేస్తామని కుమార్ నాయుడు తెలియజేశారు.

# నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులుగా ముమ్మడి సుబ్బారావు యాదవ్ నియామకం

మాజీ వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ టిటిడి బోర్డు సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మండల పార్టీ కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి కృతజ్ఞతలు

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 21:



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కష్టపడి పనిచేసిన ఓజిలి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ముమ్మడి సుబ్బారావు యాదవ్ ను నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. నియోజకవర్గంలో బీసీ సోదరులు సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తానని సుబ్బారావు యాదవ్ తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులుగా నియమించినందుకు జాతీయ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మండల పార్టీ కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నియోజకవర్గ అంగన్వాడీ వింగ్ అధ్యక్షులుగా పాకనాటి ప్రవీణ

స్వర్ణ సాగరం, ఓజిలి , ఫిబ్రవరి 21:



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం శ్రమించిన ఓజిలి మండలం మహిళా అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ ను నియోజకవర్గ అంగన్వాడి వింగ్ అధ్యక్షురాలు గా నియమించడం జరిగింది. ఓజిలి మండలంలో కుందాం గ్రామానికి మాజీ సర్పంచ్, నాయుడుపేట మాజీ ఏఎంసి డైరెక్టర్ మహిళా విభాగం తరఫున పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రవీణ్ కు తగిన గుర్తింపు ఇవ్వడం జరిగింది. నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తామని, అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం మరింతగా పనిచేస్తామని ప్రవీణ తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో నియోజకవర్గ అంగన్వాడీ అధ్యక్షురాలుగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, పార్టీ మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశము

నాగలాపురం -స్వర్ణ సాగరం,ఫిబ్రవరి 21:



నాగలాపురం మండలంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం సాధారణ సర్వసభ్య సమావేశము ఉదయం 10.30 గంటలకు నిర్వహించబడుతుందని ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటరత్నమ్మ తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంపిపి,జెడ్పి టిసిలు,వైస్ ఎంపిపి,ఎంపిటిసి సభ్యులు,కోఆప్షన్ సభ్యులు,మండల రైతు సంఘ అధ్యక్షులు,సర్పంచ్లు,మండల స్థాయి అధికారులు,పంచాయతి కార్యదర్శులు పూర్తి సమాచారంతో తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

# పెళ్లకూరులో ఏమి జరుగుతుంది?

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 21.

పెళ్లకూరు మండలంలోని 24 పంచాయతీలలో ప్రజలకు, పాలకులకు, అధికారులకు మధ్య ఏమి జరుగుతుంది?. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజల ఎందుకు రావడం లేదు?. అధికారుల తీరుపై ప్రజలు ఎందుకు అసహనంగా ఉన్నారు?. అవినీతి, అక్రమాలు దోపిడి దారులు రాజ్యమేలుతుంటే జిల్లా నిఘ యంత్రాంగం, జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు యంత్రాంగం ఎందుకు దృష్టి సారించడం లేదు అంటూ సామాన్య జనం ఎదురుచూస్తున్నారు. ఇటీవల జరిగిన రెవెన్యూ గ్రామసభలలో ఒక్కో గ్రామ పంచాయతీ నుండి ఒకటి రెండు అర్జీలు తప్ప ఎలాంటి సమస్యలపై ఫిర్యాదులు అందలేదు. అవి కూడా అధికార పార్టీ నాయకుల మెహర్బానీ కోసం మొక్కుబడిగా రెండు మూడు అర్జీలు మాత్రమే అందించి ఆన్ లైన్ లో నమోదు చేసుకోవడం పరిపాటి అయ్యింది. అప్పటి నుండి ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ డే కు అటు రెవెన్యూ కార్యాలయంలో గాని, ఇటు మండల పరిషత్ కార్యాలయంలో గాని ఒక్క అర్జీ కూడా దాఖలు కాకపోవడం విశేషం. ప్రతి ప్రాంతంలో అనేక భూ సమస్యలు, రెవెన్యూ సమస్యలు, 71 వ నంబర్ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ భూ సేకరణకు సంబంధించి నిర్వాసితులకు పరిహార సమస్యలు అనేకం ఉన్నప్పటికీ వాటిని రెవెన్యూ కార్యాలయంలో పరిష్కరించే నాథుడే లేడంటూ బాధితులు కార్యాలయానికి రావడమే మానుకున్నారు. రోసనూరు,శిరసనం బేడు, బంగారం పేట, పునబాక, కానూరు తదితర గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములు, రిజర్వ్ ఫారెస్ట్ భూములు, తెలుగు గంగా కాలువ పొర్లు కట్టలు యంత్రాలతో త్రవ్వేసి లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లతో నాయుడుపేట మేనకూరు పట్టణాలకు, వెంచర్లకు, పరిశ్రమలకు అక్రమంగా తరలిస్తున్న ఇక్కడ వ్యాపారులకు అధికారులే అండగా ఉంటూ నెలమాములతో జేబులు నింపుకుంటున్నారు. అదేవిధంగా 60 ఏళ్లు నిండిన వృద్ధులు,

**నిఘా అధికారులు పట్టించుకోవడం లేదు ఎందుకు?**



భర్తను కోల్పోయిన వితంతువులు, దివ్యాంగులు పింఛన్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఎలాంటి అవకాశం లేకపోవడం, అందుకు ఆ శాఖ అధికారులు పట్టించుకోకుండా వ్యవహరించడం వల్ల ప్రభుత్వ అధికారులపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లింది. గ్రామాల్లో జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులు పలుచోట్ల పంచాయతీ తీర్మానాలు లేకుండా పర్సంటేజీలు పుచ్చుకొని నాణ్యత లేమితో పనులు చేస్తున్నప్పటికీ అధికారుల స్పందించకపోవడం ఏమిటని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఇటీవల విద్యుత్ తీగలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లోని రాగి వైర్లు చోరీ కేసులో 6 మంది నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిపై కేసులు లేకుండా చేస్తామంటూ భారీ మొత్తంలో ముడుపులు తీసుకుని చివరకు కేసులు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయడంపై వారి కుటుంబ సభ్యులు పోలీసులు తీరుపై పోలీస్ స్టేషన్ ఎదుట బహిరంగంగా శాపనార్థాలు పెట్టడం విశేషం. తాళ్వాయిపాడు, పెన్నేపల్లి గ్రామాల సమీపంలో కోడిపందాల స్థావరాలపై పోలీసులు చేపట్టిన దాడుల్లో అసలు నిందితులను వదిలేసి దారిన వెళ్లే బాటసారులను కొందరి వద్ద నుండి అధిక మొత్తంలో నగదు, సెల్ ఫోన్లు లాక్కొని ఎలాంటి కేసులు నమోదు చేయకుండా పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారు. పోలీస్ జీబుకు డ్రైవర్లగా వ్యవహరించే కొందరు కలవకూరు, పుల్లూరు, రావులపాడు, పెన్నేపల్లి గ్రామాల వద్ద స్వర్ణముఖి నది నుండి ఇసుక తరలిస్తున్న డాక్టర్ యజమానుల నుండి నెల మామూలు వసూలు చేస్తూ స్టేషన్ బాస్ కు అందిస్తున్నట్లు సమాచారం. దీనిపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి అవినీతి అధికారులపై కొరడా జలుపించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే పెళ్లకూరు మీదుగా ఓ కలప పరిశ్రమకు వెళ్లే జామాయిల్ కర్ర లోడ్ ట్రాక్టర్ల నుండి నెల మామూలు వసూలు చేస్తున్న పోలీస్ బాస్ పై జిల్లా ఎస్పీ ప్రత్యేక నిగా ఉంచి చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో జరుగుతున్న చిన్నచిన్న వివాదాలు, తేలికపాటి దాడులు, చిన్నచిన్న ఘటనలపై న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే అర్జీదారులను బెదిరింపులకు గురిచేసి, ఇరువురుపై కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తూ రెండు మూడు రోజులగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుకుంటూ కేసులు లేకుండా చేసుకునేందుకు ఇరు వర్గాల నుంచి భారీ మొత్తంలో గుంజుతున్నట్లు కొందరు పోలీసులు తీరుపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే క్షేత్రస్థాయిలో ఉన్న పలువురు వీఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు విమర్శిస్తున్నారు. పైసలు ఇవ్వందే పనులు కాకుండా అధికారులు చేస్తున్న జాప్యంపై ఏసీబీ అధికారుల సైతం ప్రత్యేక దృష్టి సారించి మండలంలోని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# రిజర్వ్ ఫారెస్టు నందు గల రోడ్లు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 21

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలో గల 1.తుంబ గ్రామపంచాయతీ ఎస్టీ కాలనీ నుండి జగమర్ల గ్రామపంచాయతీ దేవళంపేట ఎస్టి కాలనీ వరకు గల రోడ్డు మధ్యన గల 1.7 కిలోమీటర్ల రిజర్వ్ ఫారెస్ట్ అనుమతులు మంజూరు కొరకు 2. లక్ష్మీపురం పంచాయతీ నుండి కిలో మీటర్లు కే ఎం కండిగ వరకు గల రోడ్డు మధ్యన రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న రోడ్డుకు 3. కొదలమడుగు పంచాయతీ బండ్ల దొడ్డి గ్రామం నుండి సైనిగుంట్ల తమిళనాడు బార్డర్ వరకు గల రోడ్డు మధ్య ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ రోడ్డుకు 4. రాగి మానుపెంట రోడ్డు నుండి గోవర్ధనగిరి మీదుగా కీర మంద పంచాయతీ వరకు గల రోడ్డు మధ్యన ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ రోడ్డుకు అనుమతులు మంజూరు చేయాలని చిత్తూరు జిల్లా అటవీశాఖఅధికారి డి ఎఫ్ ఓ భరణి ని శుక్రవారం చిత్తూరు జిల్లా పార్లమెంట్ పార్టీ కార్యదర్శి కోదండ యాదవ్ ఆధ్వర్యంలో చిత్తూరు అటవీశాఖ కార్యాలయంలో కలిసి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ బంగారుపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఎన్ పి జయప్రకాష్ లు ఇచ్చిన సిఫార్సు లేఖలను పైన తెలిపిన రోడ్ల నిర్మాణము పనులు చేపట్టుటకు డిఫ్ఓ అనుమతులు మంజూరు కొరకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ పరిశీలించి తగిన అనుమతులు మంజూరు చేస్తానని చెప్పడం జరిగినది అలాగే తుంబ గ్రామ పంచాయతీ కొత్తచెరువు ప్రాజెక్టును సందర్శించి పరిశీలించి ప్రాజెక్టు మరమ్మత్తు పనులకు అనుమతులు మంజూరుచేయిస్తామని చెప్పడం జరిగినది ఈ సందర్భంగా కోదండ యాదవ్ మాట్లాడుతూ తుంబ గ్రామ పంచాయతీ పరిధిలోని తుంబ కొత్త చెరువు ప్రాజెక్టు నందు తుంబపాళ్యం గ్రామానికి చెందిన యానాదులు మరియు గిరిజనులు తుంబ కొత్త చెరువులో చేపలు పట్టుకుని అమ్ముకోవడానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు

# మామిడిలో సస్యరక్షణ చర్యలు పై రైతులకు శిక్షణా కార్యక్రమం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 21

మామిడిలో సస్య రక్షణ కార్యక్రమం పై చిత్తూరు జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి పూతలపట్టు ఉద్యాన శాఖ అధికారిని సాగరిక ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు అనంతరం తగ్గువారిపల్లి,గోవర్ధనగిరి గ్రామాలలో మామిడి పంటను పరిశీలించారు ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా ఉద్యాశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి పూతదశలో కనిపించే పురుగు, తెగుళ్లను నివారించు కోవాలని పూతలో గొంగోలి పురుగు నివారణ కొరకు ఉద్యానశాఖ అధికారుల సూచనలు మేరకు మందులు పిచకారి చేయాలని మామిడి కవర్ల ద్వారా నాణ్యమైన పంటను పొందవచ్చుని మామిడి కవర్లు కావాల్సిన రైతులు ఉద్యానాశాఖ అధికారుల ద్వారా 50 శాతంతో కవర్లు పొందవచ్చునని ఈ అవకాశాన్ని మండల రైతులు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు పాల్గొన్నారు

# వైభవంగా మహాలక్ష్మమ్మతల్లి కి చలిపిండిపానకాలు..

ఉభయకర్తగా పాటూరు నీటిసంఘాల ఉపాధ్యక్షులు, గ్రామ పెద్దకాపు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి.

గంగవరం లో రెండేళ్ల తర్వాత పండుగ వాతావరణం...

కోవూరు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21:





కోవూరు మండలం గంగవరం లో చలిపిండి పానకాల మహోత్సవంలో భాగంగా తొలి శుక్రవారం విశేష పూజలు జరిగాయి. సాంప్రదాయ ప్రకారం గ్రామ పెద్దకాపు శింగారెడ్డి లక్ష్మీ నరసారెడ్డి, విజయలక్ష్మి దంపతులు ఉభయకర్తగా వ్యవహరించారు. తప్పెట్లు, మేళతాళాలు, బాణసంచాతో అత్యంత వేడుకగా అమ్మవారి ఉభయాన్ని తీసుకొచ్చారు. అమ్మవారిని అత్యంత భక్తి శ్రద్ధలతో విశేష పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి చలిపిండి ముద్దలు స్వీకరించారు. రెండు సంవత్సరాల తర్వాత ప్రారంభమైన ఈ వేడుకలకు గ్రామంలో సందడి నెలకొంది.

# ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు





వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 21

శుక్రవారం వరదయ్యపాలెం హై స్కూల్ ప్లస్ నందు ఇంటర్మీడియట్ విద్యార్థుల ద్వితీయ సంవత్సరము వీడ్కోలు సమావేశము సరస్వతి పూజా కార్యక్రమము నిర్వహించబడినది .శుక్రవారం ఉదయం ము సరస్వతి పూజ కార్యక్రమం పంతులు సమక్షంలో ఘనంగా నిర్వహించబడినది .విద్యార్థులందరూ కొవ్వొత్తులు వెలిగించి హాల్ టికెట్లు పెట్టి సరస్వతీ దేవినీ ప్రార్థించారు .విద్యార్థులు ఉపాధ్యాయుని ఉద్దేశించి గత రెండు సంవత్సరాలుగా ఉపాధ్యాయుల యొక్క అనుభవాలను కూలంకషంగా వివరించారు .విద్యార్థులు తమ అనుభవాలను తమ స్నేహితులతో గత స్మృతులను నెమరు వేసుకున్నారు.చివరగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి .మధ్యాహ్నము విద్యార్థులకు ఉపాధ్యాయులకు సహపంక్తి భోజనము నిర్వహించబడినది.ఈ కార్యక్రమమునకు ప్రధానోపాధ్యాయులు జి రమణయ్య , ఎస్ఎంసి చైర్మన్ ఉదయ్ కుమార్ పిడి కుమార్, ఉపాధ్యాయులు శ్రీధర్ గోకుల కృష్ణ త్రిమూర్తి వాణి రవి పొట్టి బాబు మోహనా చారి విద్యార్థులుమొదలగువారు హాజరయ్యారు

# పసి ప్రాణాలతో చెలగాటలాడుతున్న ప్రైవేట్ స్కూల్ బస్సులు

**అనుభవం లేని డ్రైవర్ల నిర్లక్ష్యమా ?**

**కాలం చెల్లిన వాహనాలకు అనుమతిస్తున్న ఆర్టీఏ అధికారుల పాపమా**

**ఫిట్నెస్ లేకపోయినా సరే స్కూల్ పిల్లలను తరలించేందుకు అనుమతులు ఇచ్చేస్తున్నారు**

**ఓవైపు ప్రైవేట్ స్కూల్లో ఫీజులతో నిలువుతోపిడి మరోవైపు ఆతమ పిల్లలకు భద్రత కరువు**

**అభం శుభం తెలియని పసిప్రాణాలంటే అధికారులకు ఇంత నిర్లక్ష్యమా**



స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఫిబ్రవరి 21

: రెక్కాడితే కానీ డొక్కాడని మధ్యతరగతి కుటుంబాలు ఉన్నత విద్యను అభ్యసించాలని సంకల్పంతో మధ్య తరగతి పేద తల్లిదండ్రులు తమ పిల్లలను కార్పొరేట్ విద్యాసంస్థల్లో వేలకు వేలు ఫీజు కార్పొరేట్ విద్యాసంస్థల్లో చెల్లించి విద్యను అందించి ప్రయోజకులు చేయాలని సంకల్పంతో స్కూల్ వ్యాన్ ఫీజు తో సహా కార్పొరేట్ విద్యా సంస్థలకు చెల్లిస్తుంటే తమ పిల్లల యోగక్షేమాలను గా లికి వదిలేసి కాలం చెల్లిన వాహనాలను తీసుకొచ్చి అభం శుభం తెలియని పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతూ చీటింగ్ కెపాసిటీకి మించి విద్యార్థులను విద్యాసంస్థల బస్సుల్లో కిక్కిరిసేలా ఎక్కిస్తూ అతివేగముగా స్కూల్ వ్యాన్లను నడు పుతూ అనుభవం లేని బస్సు డ్రైవర్లతో కల్ చెల్లిన వాహనాలు నడు పుతూ అభం సులభం తెలియని విద్యార్థుల ప్రాణాలతో చెలగా టమాలిన స్కూల్ యాజ మాన్యాలపై చర్యలు చేపట్టడంలో అధి కారులు విఫలం చెందు తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.



మరోవైపు కాలం చెల్లిన వాహనాలలో 30 మంది సీటింగ్ కెపాసిటీ గల స్కూల్ వాహనంలో 60 మంది విద్యార్థులను ఏకిస్తూ అతివేగంగా ఆర్టీఏ అధికారుల ముందే ప్రయాణిస్తున్న ఆర్టీఏ అధికారులు.మాత్రం మాములు తీసుకొని ఫిట్నెస్ సర్టిఫికెట్లు మంజూరు చేసి చేతులు దులుపుకుంటున్నారు.శుక్రవారం తడ మండలము బోదిలింగల పాడు వద్ద నారాయణ విద్య సంస్థకు చెందిన స్కూల్ బస్ అతివేగంగా ఏస్.ఆర్.యం.హోటల్ ఎదుట బోల్తా పడింది.ఈ ఘటన లో స్కూల్ వాహనంలో ప్రయాణించే విద్యార్థులకు స్వల్ప గాలయతో బయటపడ్డారు. గాయాలు పాలైన విద్యార్థులను హుటాహుటిన సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు తెదేపా ప్రభుత్వానికి చెందిన ఓ నాయకుడు విద్యా సంస్థ కావడంతో దీనిపై సామాన్య విద్యా సంస్థలపై ఎలాంటి చర్యలు చేపడతారు అదే తరహాలో చర్యలు చేపడతారా లేక తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# కామధేను వాహనం పై కైలాసనాథుని కటాక్షం.

నాగలాపురం -స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21:

నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సర్వమంగళ సమేత పల్లికొండేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిత్య వాహన సేవలు అంగరంగ వైభవంగా జరుగుతోంది.అందులో భాగంగా నాల్గవ రోజైన శుక్రవారం ఉదయం 5 గంటలకు యాగశాల పూజ,10 గంటలకు శ్రీ పార్వతీ,పరమేశ్వరుల ఉత్సవ మూర్తులకు అభిషేకం,సాయంత్రం 4 గంటలకు యాగశాల పూజ,పూర్ణాహుతి క్రతువులు ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేయ గురుక్కల్ ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రాలు,మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వయంభు వెలసిన శ్రీ వాల్మీకేశ్వర స్వామికి,శ్రీ మరగదాంబిగా అమ్మవారికి,శ్రీ దాంపత్య దక్షిణామూర్తి కి,శ్రీ పల్లి కొండేశ్వర



స్వామి వార్లకు ప్రత్యేక ప్రత్యేక అభిషేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించి సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం 7 గంటలకు కామధేను వాహనం పై శ్రీ కైలాస నాధుని, పల్లకి వాహనంలో శ్రీ పార్వతీ దేవిని అధీష్ఠించి పరిమళాలు వెదజల్లే పుష్పాలు,స్వర్ణ ఖచిత ఆభరణాలతో అందంగా అలంకరించి విశేష పూజలు చేసి,వివిధ రకాల హారతులు సమర్పించారు. రాత్రి 8 గంటలకు వేదమంత్రోత్సరణలు,మంగళ వాయిద్యాలు,కోలాట భజనలు భాణాసంచా శబ్దాల నడుమ కామధేను వాహనంలో స్వామి,పల్లకిలో అమ్మవారు ఊరేగుతూ భక్తులను సమ్మోహనపరిచారు.కామధేను సేవ ఉభయదారుగా చెన్నైకి చెందిన రేవతి నరసింహులు కుటుంబ సభ్యులు వ్యవహరించారు.గ్రామోత్సవంలో కోలాట భజనలు,ఆలయ మండపంలో చిన్నారుల భరతనాట్యం ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని విద్యుద్దీపాలంకరణలు,దేవతామూర్తుల విద్యుత్ కటౌట్ లు దేద్వీపమానంగా వెలుగొందుతోంది.శివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను ఆలయ ఈఓ లత,సిబ్బంది పర్యవేక్షించారు.

# అభాగ్యులకి అండగా ఎన్డీఏ ప్రభుత్వం

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయించిన ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21:

ధర్మవరం అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేక వైద్య చికిత్సలకు ఇబ్బంది పడుతున్న అభాగ్యులకు ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇరువురికి ఆర్థిక సహాయమును మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మెదడు కనితి సమస్యతో బాధపడుతున్న అనంతపురం జిల్లా శారద నగర కు చెందిన మందల అభిషేక్ కుమార్ చికిత్స కోసం దరఖాస్తు చేసుకోగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ .2, 50,000 రూపాయలను మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. మందల అభిషేక్ కుమార్ ఆర్థిక స్తోమత లేకపోవడంతో ప్రభుత్వం ద్వారా చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అభిషేక్ కుమార్ బెంగళూరులోని ఫోర్టిస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. అదేవిధంగా వైయస్సార్ కడప జిల్లా పొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామానికి చెందిన సగిలి అశోక్ రెడ్డి కాలేయ సమస్యతో బాధపడుతూ ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వారికి కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.10 లక్షలు రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా అశోక రెడ్డి కుటుంబమునకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ప్రభుత్వం ద్వారా ఈ సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అశోక రెడ్డి హైదరాబాదులోని స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆరోగ్యం సరిగా లేని వారికి, అత్యవసరమైన చికిత్సలకు ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటూ, వైద్య చికిత్సలకు నిధులను విడుదల చేస్తూ, కుటుంబ సభ్యులకు తోడునీడుగా ఉంటామని తెలిపారు.

# కె హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21:



ధర్మవరం పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల మధ్య శుక్రవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం ఘనంగా జరుపు కోవడం జరిగింది. తెలుగు ఉపన్యాసకులు డా.ఎస్.షమీఉల్లా ఆధ్వర్యం లో కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ కె.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భాషా సాంస్కృతిక వైవిధ్యం మరియు బహు భాషల ప్రాముఖ్యత గురించి విద్యార్థులలో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం జరుపుకోవడం సంప్రదాయం. ప్రపంచ వ్యాప్తంగా మాట్లాడే అనేక భాషల యొక్క వైవిధ్యాన్ని, ప్రత్యేకతనిబీ ఆ భాషలు మాట్లాడే వారి జీవితాలను వారి సంస్కృతులను గుర్తించడం లో కీలక పాత్ర పోషించే రోజు యిది అని తెలుపుతూ మన తెలుగు భాషను మనం కాపాడుకోవాలనిఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక జాతి గుర్తింపులో , సంప్రదాయ జ్ఞానాన్ని కాపాడటంలో భాష కిటికీ లాంటిది. సామరస్యం,స్థిరమైన పురోగతి పెంపొందించడంలో భాష ప్రముఖపాత్ర పోషిస్తుంది అని ఇతర వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ తమ తమ మాతృ భాషలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.చిట్టెమ్మ, డా.బి. త్రివేణి, డా.ఎస్ షమీవుల్లా ఎ.కిరణ్ కుమార్, యం. భువనేశ్వరి , యం. పుష్పావతి బి. ఆనంద్, యం సరస్వతి, జి.మీనా, జి.ధనుంజయ తదితర బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.

# కూటమి ప్రభుత్వము ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## సిపిఐ నియోజ వర్గ కార్యదర్శి ముసుగు మధు

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21:



తాడిమర్రి మండలంలోనీ పిన్నిధరీ గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులు గా సిపిఐ చేతి వృత్తుదారుల సంఘం అధ్యక్షుడు జింకా చలపతి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, హాజరు కావడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులు యేసు వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముసుగు మధు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు నివాస స్థలము ఇస్తామని అలాగే ఇండ్లు నిర్మించుకోవడానికి 5,00000 రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తాదని కూటమి ప్రభుత్వము అధికారంలోకి రావడానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కొంత గడువు ఇచ్చిన పేదల పట్ల నిర్లక్ష్యంగా ప్రభుత్వము వ్యవహరిస్తున్నందున సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని పేదల నుంచి అర్జీలు జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ నందు ఇవ్వడానికి సిపిఐ దరఖావీటన్నింటిని మార్చి మూడవ తేదీ పుట్టపర్తిలో కలెక్టరేట్ నందు అందజేయడానికి అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వము బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నందున పేదల నివాస స్థలానికి కూటమి ప్రభుత్వము చెప్పిన మాట ప్రకారము నివాస స్థలాలు కొనడానికి ప్రత్యేకంగా ఇల్లు నిర్మించుకోవడానికి నిధులు ప్రత్యేకంగా కేటాయించాలని ఉద్దేశంతో ముందుగానే ప్రభుత్వం కళ్లు తెరిచే విధంగా సూచనలు చేస్తున్నామని వారు బడ్జెట్లో ఇంటి పట్టాల కోసం ఇంటి నిర్మాణాల కోసం ఎన్నికలలో ఇచ్చిన హామీల కోసం ముందు జాగ్రత్తగా బడ్జెట్ కేటాయింపులు జరిగితే వారి యొక్క మాట ప్రకారం పేదలకు నివాస స్థల మంజూరు చేయటానికి సులభం అవుతుందని తెలిపారు. ప్రభుత్వము మా యొక్క సలహాలు సూచనలు పాటిస్తే వారు చెప్పిన మాట నెరవేర్చటానికి వీలుగా ఉంటుందని లేదంటే ప్రభుత్వం చెప్పిన ప్రకారము పేదలకు చెప్పిన మాట నెరవేర్చకపోతే పేదలతో కలిసి పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, బత్తలపల్లి మండల సిపిఐ కార్యదర్శి బండల వెంకటేష్, తాడిమర్రి వ్యవసాయ కార్మిక సంఘంకార్యదర్శి లక్ష్మీనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నాగభూషణ,సన్న పెద్దన్న, నారాయణ, అనుబంధ సంస్థలు నాయకులు లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

# మార్చి 8న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోండి

## సీనియర్ సివిల్ జడ్జ్, చైర్మన్ గీతాంజలి

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21:



మార్చి 8వ తేదీన నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జ్, చైర్మన్ గీతా వాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీమార్గమే రాజ మార్గమని, ఈ లోక్ అధాలతో ఇచ్చే తీర్పు తుది తీర్పు అవుతుందని తెలిపారు. కచ్చిదారులు, పోలీసులు ,బ్యాంకు రుణం కేసులు, అందరికీ కూడా రాజీకు తగ్గ కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా న్యాయవాదులు తమ కక్షిదారులతో చర్చించి ఈ లోక్ అదాలత్ జయప్రదం చేయాలని తెలిపారు.

# సెయింట్ ఆగ్నేస్ పాఠశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలు




స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 21

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ స్థానిక సెయింట్ ఆగ్నేస్ పాఠశాలలో శుక్రవారం మాతృ భాషా దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.అందులో మాతృభాష యొక్క గొప్పతనాన్ని తెలుపుతూ 9వ తరగతి విద్యార్థులు మేఘన, అశ్విని, ప్రదర్శించిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హెలెన్ రాణి మరియు కరస్పాండెంట్ పసల ఆంటోనీ గారు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ మాతృభాష, అంటే అమ్మ ద్వారా నేర్చుకునేటటువంటి భాషని దానిని మనం ఎప్పుడూ కాపాడుకోవాలని పరభాషలు నేర్చుకున్న మాతృభాషను, మరవద్దని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, ధనలక్ష్మి, రజిత, ఉపేంద్ర,పాల్గొన్నారు..

# విద్యార్థినిపై మరో విద్యార్థి అగ్ని పరీక్ష

## పిఈటి శ్రీలత విద్యార్థిని పేరెంట్స్ పై తిట్లు పురాణం

## మీడియాపై దురుసుగా ప్రవర్తన.

వీ.కోటస్వర్ణ సాగరం ఫిబ్రవరి 21:



చిత్తూరు జిల్లా,వీకోట మండలం, వీకోటలోని బాలుర ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో, అంబేద్కర్ నగర్ కు చెందిన గుణ కుమార్తె షర్మిక ఐదవ తరగతి చదువుతున్నది.నిన్న సాయంత్రం మూడన్నర గంటల సమయమున తోటి విద్యార్థులతో కలిసి వాష్ రూమ్ కి వెళ్లారు. వాష్ రూమ్ వద్ద ఐదవ తరగతికి చెందిన మరో ఇద్దరు ముగ్గురు కలిసి షర్మికను గట్టిగా పట్టుకొని కొట్టుతూ బలవంతంగా కుడిచేతిని పట్టుకుని అరచేతిలో కర్పూరం పెట్టి అగ్గి వెలిగించడంతో కర్పూరము వెలుగుతూ,అరిచేయి కాలిపోయింది. ఈ విషయమై గురువారం ఉదయం సుమారు 11 గంటల మధ్యన విద్యార్థిని తల్లిదండ్రులతో పాటు.. మీడియా పాఠశాలకు చేరుకున్నది. ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతుండగా,అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు అందరూ చూస్తుండగా పీఈటి మేడం శ్రీలత పేరెంట్స్ మధ్యలోకి చొరబడి బూతు పురాణాలు తిడుతూ,చెప్పలేని కోపంతో మీ అంత చూస్తాం,నేనెవరో తెలుసా? నాకు రాజకీయ నాయకులు అండగా ఉన్నారంటూ, బాధితురాలైన షర్మిక తల్లిదండ్రులతోపాటు,మీడియాపై దుమ్మెత్తి పోసి సభ్య సమాజం తలదించుకునేలా ప్రవరి ంచారు. అదేవిధంగా విద్యార్థుల వద్ద పి ఈ టి మేడం శ్రీలత చేతులు కాళ్లు నొప్పిగా ఉన్నాయని ప్రతిరోజు మర్దన చేపించుకునేదని విద్యార్థులు తల్లిదండ్రులు పేర్కొన్నారు. మేడం శ్రీలత పై జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ కోరుతున్నాం.

# బర్డ్ ఫ్లూ పై అపోహలు వద్దు

## పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

పూతలపట్టు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 21

పూతలపట్టు మండల కేంద్రంలో చికెన్ మేళా కార్యక్రమాన్ని తిరుపతి చిత్తూరు జిల్లాలకు సంబంధించిన పౌల్ట్రీ ఫార్మ్ యాజమానులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ పై అపోహలు వద్దని కోడి మాంసాన్ని, కోడిగుడ్లను ప్రజలు బాగా ఉడికించి ఆహారముగా తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో కోళ్ల పరిశ్రమ అభివృద్ధి వైపు నడుస్తుందని అటువంటి పరిశ్రమపై కొంతమంది అపోహలు సృష్టించి భయభ్రాంతులకు గురి చేశారన్నారు ఇప్పటికే శాస్త్రీయంగా పరిశీలించి బర్డ్ ఫ్లూ వ్యాధి మన ప్రాంతంలో లేదని నిర్ధారించడం జరిగిందని తెలిపారు. బర్డ్ ఫ్లూ వ్యాధి నివారణ కొరకు ప్రభుత్వము అన్ని చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు.నంతరం చికెన్ బిర్యాని మేళా కార్యక్రమంలో పాల్గొన్న అందరూ చికెన్ బిర్యానీని భుజించారు.ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ యాజమాన్యలతో పాటు, చికెన్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# నాగలాపురంలో ఎమ్మెల్యేచే పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



నాగలాపురం -స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21:

నాగలాపురం మండలంలో సత్యవేడు నియోజకవర్గం శాసనసభ్యులు కోనేటి.ఆదిమూలం శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఉదయం 10 గంటలకు నాగలాపురంకి చేరుకొని 18వ తేదీన మృతి చెందిన రామచంద్రన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.అక్కడ నుండి నాగలాపురం తూర్పు హరిజన వాడకు చేరుకొని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

అనంతరం వడ్లకుప్పం గ్రామానికి ఎమ్మెల్యే చేరుకొని మండల ప్రజా పరిషత్ నిధుల నుండి రూ.13.50 లక్షలతో నూతనంగా నిర్మించిన త్రాగునీటి పైప్ లైన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు.గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,కార్యదర్శి పార్థిబాన్, ఎంపిటిసి ప్రేమ సెల్వకుమార్,మాజీ ఎంపిపి మురళీ,క్లస్టర్ ఎం.డి.కుమార్, ఐటిడిపి వెంకటేశన్,అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

# గ్రూప్ - 2 మెయిన్స్ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

## కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

## గ్రూప్-2 మెయిన్ వ్రాత పరీక్షకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21:

గ్రూప్ – 2, ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఫీజులు, హాల్ టికెట్ల పరంగా యాజమాన్యాలు ఎక్కడైనా ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం ప్రకాశం భవనంలో జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను ఆమె వెల్లడించారు.

**సకాలంలో చేరుకోవాలి...** గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు జిల్లాలోని 7 సెంటర్లలో ఈ నెల 23 వ తేదీన జరుగనున్నాయన్నారు. ఉదయం మరియు మధ్యాహ్నం సమయాలలో జరిగే ఈ పరీక్షలలో 4,544 మంది అభ్యర్థులు హాజరు కాబోతున్నారని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేసారన్నారు. ఒంగోలు నగర శివారులోని క్విస్ కాలేజీ, నాగార్జున డిగ్రీ కాలేజీ, శ్రీహర్షిని డిగ్రీ, పీజీ కాలేజీ, రైస్ కాలేజీ, పేస్ కాలేజీలలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 10 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని, ఇందుకోసం 8:30 నుంచి 9:30 వరకు అభ్యర్థులను అనుమతిస్తామన్నారు. మధ్యాహ్నం పరీక్ష మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందని, ఇందుకోసం మధ్యాహ్నం 1:30 నుంచి 2:30 గంటల వరకు అభ్యర్థులు అనుమతిస్తామని కలెక్టర్ చెప్పారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఈ పరీక్షలకు 15 నిమిషాలు గ్రేస్ పీరియడ్ ఉంటుందన్నారు. పరీక్ష నిడివి రెండున్నర గంటలు అని చెప్పారు. జిల్లాలో ఈ పరీక్షలు సజావుగా జరిగేలా పర్యవేక్షించేందుకు జాయింట్ కలెక్టర్ శ్రీ.ఆర్.గోపాలకృష్ణ కోఆర్డినేటింగ్ ఆఫీసరుగా ఉంటారని, మరో ఏడుగురు జిల్లాస్థాయి అధికారులను లైజనింగ్ ఆఫీసర్లుగా నియమించామని కలెక్టర్ తెలిపారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు వేటినీ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. అభ్యర్థులకు అవసరమైన అన్ని మౌలిక వస్థలను ఆయా పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. దివ్యాంగులు, గర్భిణులు గ్రౌండ్ ఫ్లోర్ లోనే పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అభ్యర్థులందరూ హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక ఫోటో గుర్తింపు కార్డును తీసుకురావాల్సి ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రంలో, పరీక్ష రాసే సమయంలో అనుచితంగా ప్రవర్తిస్తే సదరు అభ్యర్థులను డీబార్ చేస్తామని, క్రిమినల్ కేసులు నమోదు చేసి న్యాయపరమైన చర్యలు కూడా తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు వుంటే నివృత్తి చేయడం కోసం కలెక్టరేట్ లో 8801188046 నెంబరుతో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామన్నారు.



**ఇంటర్ పరీక్షలకు 42,439 మంది...**

మార్చి ఒకటో తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కోసం జిల్లాలో 67 సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు.

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు 21624 మంది ప్రథమ, 20815 మంది ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. హాల్ టికెట్లతో ఉదయం 8:30 గంటలలోపే పరీక్షా కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత వచ్చే విద్యార్థులను కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షి%శీ%చేందుకు 3 సిట్టింగ్ స్క్వాడ్స్, మరో 3 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షలు సీసీటీవీల నిఘాలో జరుగుతాయన్నారు. రాష్ట్ర కార్యాలయం నుంచి ఇద్దరు పరిశీలకులను కూడా నిర్మించినట్లు కలెక్టర్ చెప్పారు. పరీక్షల నిర్వహణ కోసం 24 గంటలూ పనిచేసేలా జిల్లా స్థాయిలో 08592-281275 నెంబరుతో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు హాల్ టికెట్లను ముందుగానే జారీ చేయాలని కళాశాలల యాజమాన్యాలకు కలెక్టర్ స్పష్టం చేశారు. హాల్ టికెట్లు జారీ చేసేటప్పుడు కాలేజీ హాస్టల్ బకాయిలు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తే సహించబోమని ఆమె హెచ్చరించారు. హాల్ టికెట్లను 9552300009 నంబరుకు వాట్సప్ లో హాయ్ అని మెసేజ్ చేయటం ద్వారానూ ఉచితముగా డౌన్లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

**183 కేంద్రాలలో టెన్త్ పరీక్షలు**

మార్చి 17 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షల కోసం జిల్లాలో 183 సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 29,602 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయబోతున్నట్లు చెప్పారు. వీరిలో బాలురు 14,994 మంది, బాలికలు 14,608 మంది ఉన్నట్లు వివరించారు. విద్యార్థులలో 28176 మంది ఇంగ్లీష్ మీడియం, 1423 మంది తెలుగు మీడియం, మరో ముగ్గురు ఉర్దూ మీడియం వారు ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గం. నుంచి మధ్యాహ్నం 12.45గం. వరకు జరుగుతాయని అన్నారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షిచేశీదుకు 9 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదేవిధం గా ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో మార్చి 17 నుంచి నిర్వహించే పదో తరగతి పరీక్షలకు 1,564 మంది, మార్చి 3 నుంచి నిర్వహించే ఇంటర్ పరీక్షలకు 4,175 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. పరీక్షలకు వెళ్లే విద్యార్థుల సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఎలాంటి పుకార్లను వ్యాప్తి చేసినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

**పటిష్ట భద్రత : ఎస్పీ** ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని గ్రూప్-2 మెయిన్స్ వ్రాత పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రమునకు 200 మీటర్ల దూరం వరకు నిషిద్ధ ప్రదేశంగా భావించి 144 సెక్షన్ అమలులో ఉందని, ఈ పరీక్ష ముగిశాక ఆ పత్రాలు స్ట్రాంగు రూంలకు వెళ్లేంత వరకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవటం జరిగిందని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లో పోలీస్ హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేయటం జరుగుతుందని, అభ్యర్థుల కొరకు అత్యవసర సమయంలో ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. అభ్యర్థులకు పరీక్షల సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని, ప్రశాంతంగా మరియు సజావుగా పరీక్షలు నిర్వహించేలా పోలీస్ శాఖ తరఫునుండి అన్ని చర్యలు తీసుకున్నామని తెలియచేసినారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులు ఉన్నట్లు తెలిస్తే వెంటనే అదుపులోకి తీసుకొని విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద డ్రోన్ ద్వారా కూడా భద్రతను పర్యవేక్షిస్తామని ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు హాల్ టిక్కెట్స్ లో సూచించిన నియమ, నిబంధనలు కుణ్ణంగా చదువుకొని, వాటిని పాటించాలన్నారు. సోషల్ మీడియాలో మెయిన్స్ పరీక్ష గురించి నిజానిజాలు తెలుసుకోకుండా తప్పు దారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టినా, షేర్ చేసే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగినా వెంటనే 100/112 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266 కు సమాచారం అందించాలని ఎస్పీ తెలియచేసారు. ఈ సమావేశంలో డి.ఆర్ .వో. శ్రీ. బి. చిన ఓబులేసు, ఆర్.ఐ.ఓ. సైమన్ విక్టర్, డి.ఈ.ఓ. కిరణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

# భైరవకోనలో శివరాత్రి ఏర్పాట్లు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర



సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 21.

సిఎస్పురం మండలం భైరవకోనలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్న పనులను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి రెండవసారి పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వేలాదిమంది భక్తులు వస్తారని ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. ఏర్పాట్లలో భాగంగా భక్తులకు త్రాగునీటి సౌకర్యం, భక్తులు ఎండకు ఇబ్బంది పడకుండా టెంట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్యూలైన్, వాహనాల పార్కింగ్, జలపాతం వద్ద ఏర్పాట్లు, దేవస్థాన ఆవరణలో భక్తులకు దర్శన సౌకర్యాలు, తాగునీటి వసతి, వివిధ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నారయణ స్వామి వారి దేవస్థానములో గరుడ వాహన సేవ, గ్రామోత్సవము



సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21.

సి యస్ పురం మండలం మిట్ట పాలెం గ్రామంలో వెలసిన పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భగా రెండవ రోజు గరుడవాహనసేవ, గ్రామోత్సవము పూజ కార్యక్రమమును దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, దేవస్థానం కార్య నిర్వహణాధికారి గిరి రాజు నరసింహబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు కొమరోలు వాస్తవ్యులు శ్రీ తుమ్మలపెంట వెంకట రమణయ్య శ్రీమతి శివకుమారి వారి కుటుంబ సభ్యులు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని ఆదినారాయణ, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకటరావు, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శేషారెడ్డి, చావా వెంకటసుబ్బయ్య, దుగ్గిరెడ్డి పిచ్చిరెడ్డి గ్రామస్తులు భక్తులు మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానములో 67వ సప్తాహ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు



దేవస్థానమును సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర

సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21.

సిఎస్పురం మండలం మిట్టపాలెంలో వెలసిన పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానంలో 67వ సప్తహ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించుచున్న సందర్భంగా కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహరెడ్డి దేవస్థానమును సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భంగా దేవస్థానమునకు వచ్చు ప్రతిభక్తుడికి ఎటువంటి అసౌకర్యము కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్నఆదినారాయణ వార్లను ఆదేశించారు. ఏర్పాట్లలో భాగంగా భక్తులకు త్రాగు నీటి సౌకర్యము, భక్తులు ఎండకు ఇబ్బందిపడకుండా ఎక్కడిఅక్కడ టెంట్లు మరియు టాయిలెట్స్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవముల తదుపరి అభివృద్ధి కార్యక్రమములలో భాగంగా దేవస్థానము యొక్క మాస్టర్ ప్లాన్ తయారు చేయించవలెను అని కార్యనిర్వహణాధికారిని ఆదేశించారు. అదేవిధముగా అలయము ఆవరణలో చెట్లు ఎక్కువగా పెంచాలని ఆదేశించారు. తదుపరి శ్రీ స్వామి వారి ధర్వాజ ముఖద్వారమునకు 30 కేజీల వెండితోడుగు చేయించిన దాతలు పామూరు గ్రామస్తులు బహునాధం శివప్రసాద్ ఆచారిని అభినందించారు. ఈ కార్యక్రమములో కొమ్మినేని వెంకటరావు, బొబ్బూరి రమేష్, పాలపర్తి నారాయణరావు, ఎంసీ మాలకొండయ్య, అమడసాని బాల కేశవరెడ్డి, దొనపాటి మోహన్ రెడ్డి, చావా సుబ్బయ్య, షేక్ నాయబ్ రసూల్, పోకల మాలాద్రి మండల నాయకులు గ్రామస్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శీలంవారిపల్లి గ్రామంలో వెంకటేశ్వర దేవస్థానమును సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర

## ఆలయ గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఉగ్ర



సియస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21: మండలంలోని శీలం వారిపల్లి గ్రామంలో నూతనంగా ఇటీవల నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన ప్రారంభోత్సవ వేడు కల గోడపత్రికను క నిగిరి శాసనసభ్యులు ముక్కుఉగ్ర నర సింహారెడ్డి పాల్గొని మహా కుంభాభి షేక గోడపత్రికను శుక్రవారం ఆవిష్క రించారు ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు విశ్రాంత అధికారి తెలుగుదేశం పార్టీ నాయ కులు పిడుగు బాబురావు ఎమ్మెల్యేను అభినందించారు. ఈ సందర్భంగా పిడుగు బాబురావు మాట్లాడుతూ ఆలయ మహా కుంభాభిషేకాలు మార్చి ఆరవ తేదీ నుండి 9వ తేదీ వరకు జరుగుతాయని కావున యావన్మంది హాజరై ఉత్సవాల్లో భాగస్వాములై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బూరి రమేష్ నాగి శెట్టి చిన్న మాలకొండయ్య , రజ్జాబ్ బాష చెరుకుపల్లి వెంకటరెడ్డి దొనపాటి మోహన్ రెడ్డి, అమడసాని బాలకేశవరెడ్డి, ఆలా తిరుపతయ్య, షేక్ నాయబ్ రసూల్ ,వెంకట కొండయ్య , తవ్వా శేషయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు నివారించేందుకు ఫ్రైడే కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ స్వప్న



కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21:సీజనల్ వ్యాధులు నివారించేందుకు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ స్వప్న అన్నారు. శుక్రవారం కనిగిరి మండలంలోని పునుగోడు గ్రామంలో ఫ్రైడే డ్రైడే మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి శుభ్రతతో పాటు, చుట్టూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.దోమలు ద్వారా వచ్చే వ్యాదులైన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా బోదకాలు మొదలగు వాటి గురించి మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోహెచ్ ఇ భాస్కర్ డిపిఎంఓ ప్రసాద్ రెడ్డి ఏఎన్ఎం ఉషారాణి ఆశ కార్యకర్త నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణస్వామి మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా చండీ హెూమం పూజ



సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి దేవస్థానం నందు 67వ సప్తహ్నిక వార్షిక బ్రహ్మోత్సవాలకు రెండవ రోజు చండీ హెూమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చండీ హెూమమునకు ఉభయ దాతలు కొమరోలు వాస్తవ్యులు శ్రీ తుమ్మలపెంట వెంకటరమణయ్య శ్రీమతి శివకుమారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో వేద పారాయణం, మహాలక్ష్మి, చండీ హెూమం, లఘు పూర్ణహుతి కార్యక్రమంలో నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయ అర్చకులు స్వామివారికి నైవేద్యం సమర్పించి భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకలు

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21:



ధర్మవరం పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు నందు వెలసిన శ్రీ కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఈనెల 23, 24వ తేదీలలో రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు రెడ్డి వారి గోపాల్ రెడ్డి, భక్తాదులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అత్యంత మహిమగల కాలభైరవ ప్రతిష్ట వేడుకలకు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఇందులో భాగంగా భక్తాదులు తోచిన విధంగా ధన, ధాన్య రూపేనా ఆలయానికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు, లేదా విరాళం ఇచ్చి దాతలు సెల్ నెంబర్ 9542989892 గాని 800 8052067కు గాని 8121725585 కు గాని సంప్రదించాలని తెలిపారు.

# బాలల హక్కులు కాపాడడం అందరి బాధ్యత ఆర్ డి ఓ కేశవ వర్ధన్ రెడ్డి



**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21:**

బాలల హక్కులు కాపాడడం అందరి బాధ్యత అని ఆర్ డి ఓ కేశవ వర్ధన్ రెడ్డి అన్నారు. బంగారు బాల్యం కార్యక్రమం పై శుక్రవారం కనిగిరి డివిజన్ రెవిన్యూ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ముందుగా బంగారు బాల్యం కార్యక్రమం పై వివిధ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ డి ఓ మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పిల్లలందరికీ విద్య వైద్యంతో పాటు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంగా బంగారు బాల్యం కమిటీలు పనిచేస్తున్నాయని అన్నారు.బాల్య వివాహాలు జరగకుండా చూడాలని అప్పుడే డ్రాపౌట్ ను తగ్గించవచ్చని అన్నారు.వెట్టి చాకిరి నిర్మూలనలో భాగంగా బాల కార్మిక వ్యవస్థను రూపుమాపే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ మధ్యకాలంలో ముందస్తుగా బాల్య వివాహాలు నిలిపివేసినందుకు బంగారు బాల్యం కమిటీ సభ్యులను అభినందించారు. ప్రతి గ్రామంలో జరుగుతున్న వివాహాలను నమోదు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో కిశోర బాలికల క్లబ్ లు ఏర్పాటు చేసి పౌష్టికాహారం, సామాజిక రుగ్మతల, ఆరోగ్యం మీద అవగాహన కల్పించాలన్నారు. బంగారు బాల్యం ప్రోగ్రాం లో 0–18 లోపు పిల్లల సర్వే కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలల హక్కులకు భంగం కలిగిస్తే ఎవరిని వదిలిపెట్టేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. బంగారు బాల్యం కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి బంగారు బాల్యం మరియు మిషన్ శక్తి టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీ సీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21:**

కనిగిరి పట్టణంలోని బొడ్డు చావడి వద్ద గల సిసి రోడ్డు ను 15 వ ఆర్థిక సంవత్సరం నిధులతో రూ. 25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డుకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని సిసి రోడ్డు డ్రైనేజ్ కాలువలు లేని చోట్ల వాటిని నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ వార్డ్ కౌన్సిలర్ దేవకి సత్యవతి మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్ ఏ ఈ కోటేశ్వరరావు మున్సిపల్ అధికారులు స్థానిక టిడిపి నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# సి యస్ పురం మండల నూతన వైసీపీ పార్టీ అధ్యక్షులుగా పాలగుళ్ల మల్లికార్జున్ రెడ్డి



## హర్షం వ్యక్తం చేసిన మండల వైసీపీ నాయకులు

**సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21.**

వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నూతనముగా సిఎస్ పురం మండల పార్టీ అధ్యక్షుడుగా పాలగుళ్ల మల్లికార్జున్ రెడ్డిని నియమించడం పట్ల పలువురు మండల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మకు, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ కు సహకరించిన వైసీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని గచ్చిబౌలి లో మల్లికార్జున్ రెడ్డి కార్యాలయం నందు సిఎస్పురం మండల వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, అనికాళ్లపల్లి సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, బీరం వెంకటేశ్వర రెడ్డి వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు మల్లికార్జున్ రెడ్డి ని ఘనముగా సన్మానించి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మన అభివృద్ధి ప్రభుత్వంలో ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు మన కూటమి ప్రభుత్వం పెద్దపీట

## దర్శి నియోజకవర్గ ప్రజల కోసం ప్రజా సేవకురాలుగా నిరంతరం కృషి చేస్తుంటాను

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21:**

దర్శి నగర పంచాయతీ పరిధిలోని 15వ వార్డు, సాయి నగర్ నందు సి.సి.రోడ్డు కు దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శంఖుస్థాపన చేసినారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ మన ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు కనీస అవసరాలు తీర్చే లక్ష్యంగా ఎనిమిది నెలల పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ముందుకు వెళ్తుందని డాక్టర్ లక్ష్మీ వివరించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో విధ్వంశాలు సృష్టించి రాష్ట్రాన్ని అన్ని విధాల సర్వనాశనం చేశారని, తిరిగి పాలనను గాడిలో పెట్టి ఆంధ్ర రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువ నేత మనందరి స్ఫూర్తి ప్రదాత ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నిరంతరం కృషి చేస్తున్న విషయాన్ని మనం చూస్తున్నాం. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కొరకు పారిశ్రామికవేత్తలను కలిసి రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించుకునేందుకు జరుగుతున్న కృషిని మనం చూస్తున్నాం. సంక్షేమ పథకాలను సకాలంలో అందించడం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్ళటం, ఇలా ఎనిమిది నెలల కాలంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారు. క్రమం తప్పకుండా ఒకటవ తేదీ పేదలకు పింఛన్లను అందజేస్తున్నాం, ఉద్యోగస్తులకు జీతాలు ఇస్తున్నాం. కనీసం తట్ట మట్టి కూడా పోయని వైసిపి నిర్లక్ష్యానికి రోడ్లన్నీ నిలువుటద్దంగా నిలిచాయి. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే గుంతలు లేని రోడ్లకు శ్రీకారం చుట్టాం, గ్రామాలలో రోడ్లన్నీ, డ్రైన్ లన్ని పూర్తి చేసుకునే కార్యక్రమానికి నాంది పలికాం. గ్రామాల్లో కనీస మౌలిక సదు పాయాల కల్పనకు పనులు ప్రారంభించుకున్నాం. రోడ్లు, డ్రెయిన్ లు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు మన ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అని అన్నారు. విద్యా, వైద్యం, అభివృద్ధికి మన ప్రభుత్వం చేస్తున్న కృషి ఇతర రాష్ట్రాలలో సైతం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు మెగా డీఎస్సీ ని ప్రకటించడం నిరుద్యోగ యువతకు ఎంతో సంతోషకరం అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్లవలే మన కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ల్యాండ్ పూలింగ్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించి భూ వివాదాలు లేకుండా రెవిన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. నేడు చూస్తున్నాం రైతుల కోసం మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పడుతున్న తపన మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కేంద్రంతో మాట్లాడి రైతులకు న్యాయం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అని అన్నారు. అదే విధంగా టమాటా రైతులను ఆదుకునేందుకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కనీస మద్దతు ధరగా కిలో ఎనిమిది రూపాయలకు టమాటాలను కొనుగోలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా దర్శి నియోజకవర్గంలో కూడా టమాట పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చింది అని అన్నారు. ఇలా మన కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను దర్శి నియోజకవర్గంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా సేవకురాలుగా మీ డాక్టర్ లక్ష్మి నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా వివరించారు. మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, దర్శి నగర పంచాయితీ చైర్మన్ పిచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ వై మహేష్, మున్సిపల్ ఏఈ, నియోజకవర్గంలోని వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు మరియు కౌన్సిలర్లు మల్లేశ్వరి, రాంగిరి, వలి బాబు, టిడిపి నాయకులు వాసు, సురేష్, మహిళలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# కోవిలంపాడు పాఠశాలలో పారిశుధ్య కార్యక్రమం



## విద్యా కమిటీ చైర్మన్ సిహెచ్ బాల కాశయ్య

**సి యస్ పురం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 21.**

సి యస్ పురం మండలం కోవిలంపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్ సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు అమడసాని బాలకేశవరెడ్డి ఆధ్వర్యంలో విద్యా కమిటీ చైర్మన్ సందలూరి బాలకాశయ్య పాఠశాల ఆవరణలో జెసిబి సహాయంతో క్లీన్ అండ్ గ్రీన్ పనులు చేపట్టారు. పాఠశాల ఆవరణలో ముల్లకంప, పిచ్చి చెట్లు చెత్తాచెదారం, చుట్టుపక్కల గడ్డిని తొలగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా కృషి చేసి, పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మన పరిసరాలు పరిశుభ్రతగా ఉంచు కొని మనము ఆరోగ్యం గా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్య కమిటీ చైర్మన్ బాల కాశయ్య ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్, గోను చంద్రశేఖర్ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, కేశవరెడ్డి, పాపిజెన్ని తిరుపతయ్య పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన పరికరాలతో క్షయ వ్యాధి ను నివారించవచ్చు



## జిల్లా క్షయ వ్యాధి మెడికల్ ఆఫీసర్ కె. గాయత్రీ బాయి

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 21:**

అధునాతన పరికరాలతో క్షయ వ్యాధిని నివారించవచ్చునని జిల్లా క్షయ వ్యాధి మెడికల్ ఆఫీసర్ కె గాయత్రీ బాయి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినీయులకు క్షయ వ్యాధి పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని తెలిపారు. తదుపరి క్షయ వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, మందులు వాడే విధానాన్ని తెలియజేశామని తెలిపారు. అంతేకాకుండా ఈ వ్యాధితో బాధపడుతున్న వారికి చికిత్స సమయంలో ప్రతినెల ప్రభుత్వం పౌష్టిక ఆహారం కొరకు 6 నెలల పాటు వేయి రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. ఈ క్షయ వ్యాధికి మొదటి దశలోనే మందులు తీసుకున్న యెడల తొందరగా కోలుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ వ్యాధి నివారణ విభాగం డిస్ప్రోగ్రం కోఆర్డినేటర్ మల్లికార్జున, నాగేంద్ర, ధర్మవరం అర్బన్ కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మీనారాయణ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, టీవీ సూపర్వైజర్లు, అధ్యాపకులు మల్లికార్జున, కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

# నేడు శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో పౌరాణిక సాంస్కృతిక కార్యక్రమం

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 21.**

సిఎస్పురం మండలం మిట్టపాలెం గ్రామంలో వెలసిన పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థాన ఆవరణలో శ్రీ నారాయణస్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ మరియు దేవస్థాన ఈవో గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామస్వామి నాట్య మండలి వారిచే నేడు బాలనాగమ్మ, వారణాసి, అడివి శీను, బ్రహ్మంగారి శీను మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుటకు అవకాశం కల్పించిన దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఈవో గిరిరాజు నరసింహ బాబుకు కోదండరామస్వామి నాట్యమండలి తరఫున టి లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

# ఫిబ్రవరి 24 వ తేదీన పీఎం కిసాన్ 19 వ విడత అమౌంట్ విడుదల

## రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

## మండల వ్యవసాయాధికారి బి. సంపత్ కుమార్

**సి.యస్.పురం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 21:**



ఈనెల 24వ తేదీన పీఎం కిసాన్ 19వ విడత అమౌంట్ విడుదల చేయడం జరుగుతుందని ఆలోపు రైతులందరు రైతు సేవా కేంద్రం నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బిసంపత్ కుమార్ తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని రెడ్డిగారి పల్లి, పెద్దగోగులపల్లి మరియు చింతపూడి గ్రామాలలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు మండల వ్యవసాయధికారి బి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 24 న మధ్యాహ్నం 2 గంటలకు కిసాన్ పథకం యొక్క 19వ విడతను డబ్బులు విడుదల చేస్తారు అని తెలిపారు. కావునా పీఎం కిసాన్ అమౌంట్ పడే రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవలెనని తెలిపారు, మన మండలంలో ఎక్కువ మంది వలసదారులు ఉన్నారు గనుక గ్రామంలో ఉండే రైతులు సహకారంతో వారి ఫోన్ నంబర్స్ తీసుకొని ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొనే విధంగా చేయవలిసినటు వంటి భాద్యత గ్రామ వ్యవసాయ సహాయకులపై ఉందని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ అనేది భూమి కలిగిన ప్రతీ రైతుకు ఒక ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను, సులభతరం మరియు పారదర్శకంగా మరింత అందుబాటులోనికి తీసుకురావడం ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గుర్తింపు సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం కింద ఇచ్చేటటువంటి పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారము, పంటల బీమా, పంట రుణాలు, వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ వర్తిస్తాయని తెలిపారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్టరీ పోర్టల్ నందు రైతు వివరాలు నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడి 11అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని తెలిపారు, కావున రైతులు ఆధార్ నెంబరు, ఆధారు నెంబర్ కు లింక్ అయినటువంటి ఫోను నెంబరు మరియు పట్టాదారు పాస్ పుస్తకం లేదా 1 బి తీసుకొని మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్ళినట్లయితే ఫార్మర్ రిజిస్టరీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులు అధికారులు ఫార్మర్ రిజిస్టరీ గురించి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి. శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎ.వెంకటేశ్వర్లు, రవిరాశేఖర్ మరియు గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన డి ఎల్ పి ఓ




**రోళ్ల స్వర్ణ సాగరం ఫిబ్రవరి 21**

రోళ్ల మండలం కేజీబీవీ పాఠశాలను శుక్రవారం డిఎల్పిఓ శివ నారాయణ రెడ్డి తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి క్లాస్ రూమ్స్, వంటగదిని, ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను టాయిలెట్లను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో పరిశుభ్రతపై అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనము ఇవ్వాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విజువల్ ఫీస్ట్ గా 'హరిహరవీరమల్లు' సాంగ్ ప్రోమో



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ఫిబ్రవరి 24న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్ లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్ తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అప్పీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ రాహుల్ సిప్లిగంజ్ రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు. ఎ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. అయితే బాలెన్స్ ఉన్న చిత్రీకరణ ను పూర్తి చేసే బాధ్యతను ఎ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ భుజానికి కెత్తుకున్నాడు. పవన్ కళ్యాణ్ పాల్గొనగా నాలుగు రోజుల ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒక్కటి ఇంకా చిత్రీకరించాల్సి ఉందని, అది మినహా మిగిలిన భాగానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం జరుగుతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇతర ప్రధాన పాత్రలను బాబీ డియోల్, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు పోషించారు.



# నాని బర్త్ డేన ఫ్యాన్స్‌కు ఇచ్చే కానుక ఏంటంటే...

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ 'హిట్: ది థర్డ్ కేస్'. శైలేష్ కొలను దర్శకత్వంలో 'హిట్' సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, పోస్టర్‌లకు మంచి స్పందన లభించింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఈ చిత్ర టీజర్‌కు సంబంధించిన అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. ఈ చిత్రం ఇంటెన్స్ టీజర్‌ను ఫిబ్రవరి 24న నాని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయబోతున్నారు. ఈ చిత్ర ప్రధాన కథాంశం, నాని పోషిస్తున్న ఫెరోషియస్ అర్జున్ సర్కార్ క్యారెక్టర్ తో పాటు మిగతా పాత్రల గురించి కీలక వివరాలను ఆవిష్కరించడానికి టీం సిద్ధంగా ఉంది. టీజర్ పోస్టర్ లో నాని చేతిలో గొడ్డలి పట్టుకొని, తన పాదాల దగ్గర పడిపోయిన మనుషులతో కమాండింగ్ పొజిషన్ లో కనిపిస్తున్నారు. ఈ బోల్డ్ ఇమేజ్ అతని పాత్ర యొక్క ఫెరోషియస్ అండ్ ఇంటెన్స్ నేచర్ ని తెలియజేస్తోంది. నానికి జోడిగా శ్రీనిధి శెట్టి నటిస్తోంది. దీనికి సాను జాన్ వర్గీస్ డీవోపీ, మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఈ యేడాది మే 1న మూవీ థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది.



# చావా తెలుగులో రిలీజ్ లేనట్టేనా?

ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరగాలన్నట్టు ఒక సినిమాని మల్టీ లాంగ్వేజెస్ లో రిలీజ్ చేయాలనుకున్నప్పుడు వీలైనంత త్వరగా ఆ పని చేసేయాలి. చావా టీమ్ ఈ సూత్రం మర్చిపోయింది. కేవలం హిందీ వెర్షన్ ని విడుదల చేసి ఇతర బాషల నుంచి డబ్బింగ్ కోసం వస్తున్న డిమాండ్ చూసి ఏం చేయాలో అర్థం కాక తల పట్టుకుంటోంది. నిజానికి ఇలా జరగడానికి కారణం లేకపోలేదు. శంభాజీ మహారాజ్ మరాఠా వీరుడు. ఉత్తరాది రాష్ట్రాలు తప్ప బయట వాళ్ళు దీన్ని అంతగా రిసీవ్ చేసుకోరేమోననే అనుమానంతో వెనుకడుగు వేశారు. తేడా కొడితే పబ్లిసిటీ ఖర్చులు కూడా రావని వాళ్లకు తెలుసు. దాంతో ఎందుకొచ్చిన రిస్క్ లెమ్మని చావా అనువాదం చేయకుండా వదిలేశారు. నిజంగా తెలుగులో డబ్ చేసి ఉంటే బ్రహ్మాండమైన ఆదరణ దక్కేదా అంటే ఖచ్చితంగా ఔనని చెప్పలేం. ఎందుకంటే గతంలో జోధా అక్బర్, బాజీరావు మస్తానీ లాంటివి హిందీలో తప్ప మిగిలిన భాషల్లో అద్భుతాలు చేయలేదు. తానాజీ ఒరిజినల్ కే పరిమితమయ్యింది. ఇవే కాదు చావా నిర్మాణ సంస్థ మాడాక్ నిర్మించిన గత చిత్రం స్త్రీ 2 సైతం డబ్బింగ్ కి నోచుకోలేదు. వందల కోట్లు వసూలు చేస్తున్న టైంలోనూ నిర్ణయం మార్చుకోలేదు. సో ఇప్పటికిప్పుడు చావాని డబ్బింగ్ చేసి వదిలితే స్పందన దక్కడం అనుమానమే. ఇక్కడింకో రిస్కుంది. ఇటీవలే గేమ్ ఛేంజర్, స్కై ఫోర్స్ లాంటి ప్యాన్ ఇండియా సినిమాలను వేధించిన హెచ్డీ పైరసీ చావాకు మొదటి రోజే అంటుకుంది. ఆన్ లైన్లో దొంగతనంగా చూసిన వాళ్ళు తక్కువేం లేరు.



# సమాజంలో దురాగతాలపై ఎక్కుపెట్టిన అస్త్రం

'కలర్ ఫోటో', 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి హిట్స్ అందుకున్న లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా' మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ బీట్ పేరుతో వీడియో గ్లింప్సను మేకర్స్ విడుదల చేశారు. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిల ప్రేమించి పెళ్లి చేసుకున్న, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కించారు. టెక్నాలజీ పరంగా ఎన్నో మలుపులు తీసుకుని ముందుకెళుతోన్న నేటి సమాజంలో ఇప్పటికీ ఇలాంటి దురాగతాలు జరుగుతున్నాయా? అని ఫస్ట్ బీట్ వీడియో చూస్తే తెలుస్తోంది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు , రవికృష్ణ, మనీక చిక్కాల, అనూష తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.



# ప్రభాస్ 'స్పిరిట్' కోసం సర్వం సిద్ధం!

ప్రస్తుతం ది రాజా సాబ్, ఫౌజీ ఒకేసారి సెట్ల మీద పెట్టిన ప్రభాస్ ఎప్పుడప్పుడు స్పిరిట్ మొదలుపెడతాడాని అభిమానులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. బాహుబలి స్టార్, యానిమల్ డైరెక్టర్ కాంబో అంటే ప్యాన్ ఇండియా స్థాయిలో మోత మోగడం ఖాయం. అసలు షూటింగ్ ప్రారంభం కాకముందే దీనికి ఓ స్థాయిలో బిజినెస్ ఎంక్వయిరీలు వస్తున్నాయంటే క్రేజ్ ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. సందీప్ రెడ్డి వంగా ఆల్రెడీ స్క్రిప్ట్ లాక్ చేశాడు. ప్రభాస్ లుక్ కు సంబంధించి స్కెచ్చులు రెడీ అయ్యాయి. డార్లింగ్ ఫ్రీ అవ్వగానే ఫోటో షూట్ చేసి వాటితోనే అనౌన్స్ మెంట్ ఇవ్వాలనే ప్లాన్ ఉందట. తాజాగా వినిపిస్తున్న అప్డేట్ ప్రకారం స్పిరిట్ చిత్రీకరణ మే నుంచి మొదలవ్వొచ్చు. కీలక ఆర్టిస్టుల డేట్లు దొరకని కారణంగా షెడ్యూలింగ్ చేయడం సందీప్ వంగాకు కష్టంగా మారిందట. ప్రస్తుతం ఆ సమస్య పరిష్కారం అయినట్టు చెబుతున్నారు.